

నేరాలు జరగకుండా కట్టడి చేయండి

- పెండింగు కేసులు త్వరితగతిన పూర్తి చేయండి
- డీజీపీ ద్వారకా తిరుమలరావు



డీజీపీ ద్వారకా తిరుమలరావుకు స్వాగతం పలుకుతున్న డీఐజీ కోయప్రవీణ్, ఇన్‌చార్జి ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తదితరులు

కడప క్రైం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): నేరాలు జరగకుండా కట్టడి చేయాలని డీజీపీ ద్వారకా తిరుమలరావు ఉమ్మడి జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటన సందర్భంగా మంగళవారం రాత్రి కడపకు చేరుకున్న ఆయనకు డీఐజీ కోయ ప్రవీణ్, ఇన్‌చార్జి ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆయన ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ చేరుకున్నారు. అనంతరం కడప పోలీసు కార్యాలయంలోని పెన్నార్ హాలులో జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ శాంతిభద్రతలు పరిరక్షించాలని, నేరాలు జరగకుండా పోలీసులు గట్టి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగు కేసులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎర్రచందనంపై ప్రత్యేక నిఘా ఉంచాలని, గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం రాకుండా చెక్‌పోస్టుల వద్ద నిఘా ముమ్మరం చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచడంతో పాటు వారి గురించి ఎప్పటికప్పుడు ఆరా తీయాలన్నారు. అనంతరం ఉమ్మడి జిల్లాలో జరిగిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రకాశ్‌బాబుతో పాటు ఉమ్మడి జిల్లాల డీఎస్పీలు, సీఐలు పాల్గొన్నారు. డీజీపీ రాత్రి కడపలోనే బస చేయనున్నారు. బుధవారం ఆర్టీసీ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

పైసలిస్తే చాలు..!



- సెంట్రల్ జైలులో అదనంగా ములాఖత్‌లు
- అంతా ఇద్దరు సార్లదే హవా
- ఇటీవల ఎర్రచందనం స్మగ్లర్ నుంచి సెల్‌ఫోను స్వాధీనం?
- అయినా చర్యలు శూన్యం
- ఖైదీలకు అల్పాహారంలోనూ చిలక్కొట్టుడు

(కడప-ఆంధ్రజ్యోతి): కడప సెంట్రల్ జైలు రూటే సపరేటు. హైదరాబాదులోని చంచల్‌గూడ జైలు వివాదాలకు ఎలా కేరాఫ్‌గా మారిందో కడప సెంట్రల్ జైలు కూడా అదే స్థాయిలో ఆరోపణలు ఎదుర్కొంటోంది. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితులకు కడప సెంట్రల్ జైలులో రాచమర్యాదలు అనుభవించారంటారు. ఇదంతా వైసీపీ హయాంలో జరిగిన కథాకమామీషు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు దాటినా కడప సెంట్రల్ జైలులో ఎలాంటి మార్పులు లేవంటారు. ప్రధానంగా రిమాండు ఖైదీల ములాఖత్‌లు, ఇక జైల్లో ఉంటున్న అటు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు, ఇటు రిమాండులో ఉన్న వారికి అల్పాహారం విషయంలో కూడా సిబ్బంది కక్కుర్తికి పాల్పడడం తీవ్ర దుమారం రేపుతోంది. కడప సెంట్రల్ జైలులో 559 మంది ఖైదీలున్నారు. వీరిలో 116 మంది రిమాండు ఖైదీలు కాగా, 443 మంది శిక్ష పడినవారు. శిక్ష పడ్డ వారికి నిబంధనల మేరకు పదిహేను రోజులకు రెండుసార్లు కుటుంబ సభ్యులు, సన్నిహితులకు నేరుగా ములాఖత్‌కు అవకాశమిస్తారు. ఆ రోజుల్లో జైలు వద్దకు వచ్చి ఆధార్ నెంబరు ఇచ్చి శిక్ష పడ్డ వారితో మాట్లాడవచ్చు. ఇక రిమాండు ఖైదీలకు వారానికి రెండుసార్లు ములాఖత్ ఉంటుంది. అంటే నెల రోజుల పాటు రిమాండులో ఉంటే 8 సార్లు ములాఖత్ ద్వారా కుటుంబ సభ్యులను కలుసుకోవచ్చు. ఇవీ నిబంధనలు. ఇవన్నీ కీలక అధికారి పర్యవేక్షణలో ఉంటాయి. అయితే ఇక్కడ పనిచేసే ఇద్దరు అధికారులు కీలక అధికారి లేనిసమయంలో ములాఖత్‌లకు తెరలేపి భారీ స్థాయిలో దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రిమాండు ఖైదీలు, శిక్షపడ్డ ఖైదీల ఫ్యామిలీలతో ములాఖత్ కోసం మిలాఖత్ అయి ఇద్దరు నగదు వసూలు చేస్తున్నారని అంటున్నారు.

ఇంకా వైసీపీ వాసనలే

వైసీపీ హయాంలో కడప సెంట్రల్ జైలుపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. అప్పట్లో వివేకా హత్య కేసు నిందితులు ఇదే జైలులో ఉండేవారు. జైళ్లశాఖ అధికారులు కూడా వైసీపీకి దాసోహమన్నారనే విమర్శ ఉంది. వివేకా హత్య కేసులో అప్రూవర్ అయిన దస్తగిరి, ఎర్రగుంట్లలో ఓ కేసుకు సంబంధించి ఇక్కడ రిమాండులో ఉన్నారు. ఆ సమయంలో వివేకా హత్య కేసులో నిందితుడు దేవిరెడ్డి శంకర్‌రెడ్డి కొడుకు వైద్య శిబిరం పేరిట వచ్చి తనకు డబ్బు ఆఫర్ చేశారంటూ దస్తగిరి ఆరోపణలు చేశారు. ఇది అప్పట్లో సంచలనంగా మారింది. టీడీపీ ప్రభుత్వం వచ్చినా కూడా అదే పోకడలు ఉండడం గమనార్హం.

సార్లను మేనేజ్ చేస్తే చాలు

కడప సెంట్రల్ జైలులో చక్రం తిప్పుతున్న ఆ ఇద్దరు సార్లను మేనేజ్ చేస్తే చాలు .. జైల్లో ఉన్నా ఇంట్లోనే ఉన్న ఫీలింగ్ కల్పించేలా ఏర్పాట్లు చేస్తారన్న ప్రచారం ఉంది. ఇక్కడ అంతా డబ్బుకే ప్రాధాన్యం ఇస్తారంటారు. సెంట్రల్ జైలులో ఉంటున్న ఖైదీలకు ఉదయాన్నే 7గంటలకు, 11గంటలకు సాయంత్రం 4గంటలకు భోజనం పెడుతుంటారు. అయితే ఖైదీల సంక్షేమం కోసం ప్రభుత్వం క్యాంటీన్ ఏర్పాటు చేసింది. ఇక్కడ ఖైదీలు బిస్కట్లు ఇతర అల్పాహార తినుబండారాలు, సబ్బులు కొనుగోలు చేయవచ్చు. ఇందుకోసం ముందుగానే టోకెన్లు ఇస్తారు. ముందస్తుగా టోకెన్ తీసుకున్న ఖైదీలకు నిబంధనల ప్రకారం నేరుగా ఆ బ్యారక్‌లకు వెళ్లి సరఫరా చేస్తారు. ఇది కొద్దిరోజులుగా సాగుతోంది. అయితే అడ్డగోలు ఆదాయానికి అలవాటు పడ్డ కొందరు క్యాంటీన్ నుంచి ఖైదీలకు వెళ్లే అల్పాహారం, ఇతర వాటిని ఆపేశారంటారు. ఎందుకని ఆరా తీస్తే ఈ సరఫరా ఆపేస్తే అటు రిమాండు ఖైదీలు, మిగతా వారు నేరుగా ఆ అధికారులను కలుస్తారు. అలా కలిసి ఎవరైతే తృణమోఫణమో ముట్టజెబుతారో వారికి మాత్రమే కావలసిన వాటిని సరఫరా చేస్తారని అంటున్నారు. ఖైదీలకు ఇచ్చే అల్పాహారాన్ని కూడా చిల్లర కోసం నిలిపివేయడం చూసి అక్కడి సిబ్బందే ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు.

సెల్‌ఫోన్.. షరా మామూలే

చంచల్‌గూడ జైలులో ఖైదీలు సెల్‌ఫోను వినియోగించడం కామన్‌గా మారితే.. కడప సెంట్రల్ జైలు కూడా అదే స్థాయికి దిగిందంటారు. ఆరురోజుల క్రితం ఇక్కడ రిమాండ్‌లో ఉన్న అంతర్జాతీయ ఎర్రచందనం స్మగ్లర్ వద్ద నుంచి జైలు సిబ్బంది మొబైల్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారే తప్ప అతనిపై చర్యలు తీసుకోకుండానే మళ్లీ కుటుంబ సభ్యులతో ములాఖత్‌కు అవకాశం కల్పించడం కడప సెంట్రల్‌జైలులో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాజేశ్వర్‌రావు దృష్టికి తీసుకెళ్లగా ఇక్కడ నిబంధనల ప్రకారమే ములాఖత్‌లు ఉన్నాయని, అన్నీ ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నామన్నారు. సెల్‌ఫోను వ్యవహారం తన దృష్టికి రాలేదన్నారు.

జగన్‌రెడ్డి పార్టీని జిల్లాలో లేకుండా చేయండి

- జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి



బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి

కడప మారుతీనగర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పార్టీని జిల్లాలో లేకుండా చేయాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జమ్మలమడుగు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదినారాయణరెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం స్థానిక ఐఎంఏ హాలులో బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడి ఎన్నిక ప్రకటన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా బీజేపీ సీనియర్ మహిళా నాయకురాలు శాంతారెడ్డి, గుడిసె దేవానంద్ హాజరై జిల్లా నూతన అధ్యక్షుడిగా జంగిటి వెంకటసుబ్బారెడ్డిని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ 6 హామీలను త్వరితగతిన నెరవేర్చే దిశగా పాలన సాగిస్తోందన్నారు. గత వైసీపీ పాలనంతా విధ్వంసం దిశగా సాగడంతో ఊహించనిరీతిలో ఓటమి చవిచూసిందన్నారు. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా సేవలందిస్తానని అన్నారు. కార్యక్రమం అనంతరం ఊరేగింపుగా నగర వీధుల గుండా బీజేపీ జిల్లా కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు వంగళ శశిభూషణ్‌రెడ్డి, పి.శ్రీనాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతబోయిన శ్రీనివాసులు, నాయకులు పాలెం సురేశ్‌కుమార్‌రెడ్డి, పవన్‌కుమార్, బొమ్మన విజయ్, బొమ్మన సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

గేదెలు, ఎద్దుల అక్రమ తరలింపు

- వాహనాన్ని అడ్డుకున్న టీడీపీ, బీజేపీ నాయకులు
- 28 గేదెలు, ఎద్దులు స్వాధీనం
- పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

6



నేడు శ్రీరాముని శోభాయాత్ర

- మునిసిపల్ మైదానంలో సీతారాముల కల్యాణం
- ఏర్పాట్లు సిద్ధం చేసిన నిర్వాహకులు



కడప కల్చరల్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): అయోధ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 9-30 గంటలకు కడప మునిసిపల్ మైదానం నుంచి నగరంలో శ్రీరామచంద్రమూర్తి విగ్రహ శోభాయాత్ర నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ మేరకు శ్రీరాముని కల్యాణం, శోభాయాత్రను విజయవంతం చేయాలని మంగళవారం అయోధ్య ఐక్యవేదిక ప్రతినిధులు పిలుపునిచ్చారు. శ్రీరామచంద్రమూర్తి విగ్రహాన్ని అయోధ్యలో బాలరాముడుగా ఏర్పాటుచేసి సరిగ్గా ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కాగా.. శోభాయాత్రకు ముందు ఉదయం 6 గంటల నుంచే మునిసిల్ మైదానంలో సీతారాముల కల్యాణం చేపట్టనున్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చే ప్రజలకు వీలుగా కుర్చీలు, షామియానాలు, మంచినీటి సౌకర్యం కల్పించారు. శోభాయాత్ర శంకరాపురం, అప్సరా సర్కిల్, ఎన్‌జీవో కాలనీ, వైజంక్షన్, అంబేడ్కర్ సర్కిల్, ఎస్పీ బంగ్లా, రాజారెడ్డివీధి, కోఆపరేటివ్‌కాలనీ, అన్నమయ్య సర్కిల్, క్రిష్ణాసర్కిల్, గోకుల్ సర్కిల్, ఒన్‌టౌన్ సర్కిల్, పాతబస్టాండ్, ఏడురోడ్లు, ఎన్టీఆర్ సర్కిల్, కోటిరెడ్డి సర్కిల్, కాగితాల పెంట, ఐటీఐ సర్కిల్, సంధ్యాసర్కిల్, రాజీవ్‌పార్క్ మీదుగా హౌసింగ్‌బోర్డు కాలనీలో గల శ్రీరామాలయం వరకూ సాగుతుంది. నగరంలో శోభాయాత్ర జరిగే ప్రాంతాలలో భారీ ఫ్లెక్సీలు, రంగు రంగుల తోరణాలు రోడ్డుకు ఇరువైపులా కట్టడంతో కొత్త శోభను సంతరించుకుంది.

శోభాయాత్రకు పకడ్బందీగా బందోబస్తు : డీఎస్పీ

కడప క్రైం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలో బుధవారం ఉదయం అయోధ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే శ్రీరాముడి కల్యాణం, శోభాయాత్రకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. కడప సబ్ డివిజను పరిధిలోని 9 మంది సీఐలు, 15 మంది ఎస్ఐలు, 300 మంది పోలీసుసిబ్బందితో పాటు ప్రత్యేక బలగాలను ఈ శోభాయాత్రకు బందోబస్తుగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీంతో పాటు యాత్ర ప్రారంభం అయినప్పటి నుంచి ముగిసే వరకు డ్రోన్ కెమెరా ద్వారా శోభాయాత్రను చిత్రీకరిస్తామని, ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించామని అన్నారు. శోభాయాత్రలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే ఉపేక్షించే ప్రసక్తిలేదని, మతపరమైన గొడవలు సృష్టించాలని చూస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు.

భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జేసీ అదితిసింగ్ తదితరులు

కడప కలెక్టరేట్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి నుంచి జాతీయ రహదారుల భూసేకరణ పనుల పురోగతిపై రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కావేటి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, డీఎఫ్‌వో వినీత్‌కుమార్, రెవెన్యూ, జాతీయ రహదారి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ జాతీయ రహదారి భూసేకరణకు సంబంధించి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటిని ప్రాధాన్యత క్రమంలో త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో జిల్లాలో అవరోధాలను అధిగమించి జాతీయ రహదారుల భూ సేకరణ పనులు పూర్తి చేయాలన్నారు. దీనికి సంబంధించి రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. టైటిల్ వివాదాలకు సంబంధించి ఓపెన్ ఫోరం ఏర్పాటు చేసి గ్రామాల వారీగా ప్రజలతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఫిబ్రవరి చివరి నాటికల్లా భూ సేకరణ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, నేషనల్ హైవేస్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటపతి, ఎన్‌హెచ్‌ఏఐ ప్రాజెక్టు డైరెక్టర్ అశోక్ కుమార్, ఆర్‌అండ్‌బీ ఈఈ నేషనల్ హైవేస్ విజయభాస్కర్‌రెడ్డి, పులివెందుల, జమ్మలమడుగు, బద్వేలు ఆర్డీవోలు చెన్నయ్య, సాయిశ్రీ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో అక్రమ కట్టడాలపై మున్సిపల్ అధికారులకు చార్జ్ మెమోలు

ప్రొద్దుటూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో అక్రమ కట్టడాలకు సంబంధించి మున్సిపల్ అధికారులపై చర్యలు ప్రారంభమయ్యాయి. ఆ మేరకు ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ కన్నబాబు చార్జ్ మెమోలు జారీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. అప్పటి ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ పి.వెంకటరమణయ్య, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సువర్ణ , టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ ఇందిర, వార్డు ప్లానింగ్ సెక్రటరీ షంషాద్‌బేగం లకు చార్జ్ మెమోలు జారీ అయ్యాయి. వీరంతా 15 రోజుల్లోపు వివరణ ఇవ్వాలని లేకుంటే చర్యలు తప్పవని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మూడెకరాల్లో 30 రకాల మొక్కలు

- సేంద్రియ, సమీకృత వ్యవసాయంపై యువకుడి ఆసక్తి
- పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న సన్నకారు యువరైతు
- సమీకృత వ్యవసాయంలో విరగ్గాసిన మునక్కాయలు

వివరాలు 6లో...

ఆంధ్రజ్యోతి
కార్ అండ్ బైక్ రేస్



జనవరి నెల కూపన్ నంబర్ - 2

పాఠకుని పూర్తి పేరు : ....
డోర్ నెంబరు : ....
వీధి పేరు : ....
గ్రామం / పట్టణం : ....
మండలం : ....
జిల్లా : ....
పోస్టల్ పిన్‌కోడ్ : ....
ఫోన్ నంబర్ : ....


నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది జనవరి నెల రెండవ కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి మీ వద్దనే ఉంచి రెండు నెలలు అయిన తర్వాత మొత్తం 6 కూపన్లను రెండు సెట్లుగా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.
* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా
ఆంధ్రజ్యోతి కార్యాలయం : సర్వేనెం. : 137 & 138/3,
చిన్నమాచుపల్లె, చెన్నూరు మండలం, కడప.
అసిస్టెంట్ మేనేజర్ (సర్క్యులేషన్) : 99854 11184,
బ్రాంచ్ మేనేజర్ : 99854 11181

శ్రీ ఒంటిగారి రామసుబ్బన్న గారి 25వ వర్ధంతి
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత



మంచితనానికి మారుపేరుగా కల్మషం ఎరగని మంచి మనస్సుతో ఉపాధ్యాయవృత్తినే దైవంగా భావించి నాడు కుగ్రామమైన వీరపునాయునిపల్లె గ్రామములో శ్రీ సంగమేశ్వర ఎడ్యుకేషనల్ కమిటి ఆధ్వర్యంలో విద్యాసంస్థలను నెలకొల్పి ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసి వారి అభివృద్ధికి తోడ్పడిన గొప్ప మహానుభావుడు. 22-01-2000న భౌతికంగా మా నుండి దూరమైన...... మీ మధురస్మృతులు మా మదిలో సదా పదిలం...... మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.... సదా మీ నామస్మరణతో శోకతప్త హృదయాలతో....,



ప్రిన్సిపల్
అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది
ఒంటిగారి రామసుబ్బన్న డిగ్రీ కళాశాల,
శ్రీ ఒంటిగారి రామసుబ్బన్న స్మారక బి.ఇడి., కళాశాల
వీరపునాయునిపల్లె (గ్రా॥ & మ॥), కడప జిల్లా.

మూడెకరాల్లో 30 రకాల మొక్కలు

- సేంద్రియ, సమీకృత వ్యవసాయంపై యువకుడి ఆసక్తి
- పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న సన్నకారు యువరైతు
- సమీకృత వ్యవసాయంలో విరగ్గాసిన మునక్కాయలు
- ఏపుగా పెరుగుతున్న వివిధ రకాల మొక్కలు




నూతన వంగడాలు మామిడి, టెంకాయ మొక్కలు

పెద్దతిప్పసముద్రం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయంపై ఉన్న మక్కువతో తమకున్న నాలుగెకరాల పొలంలో మూడెకరాల్లో 30 రకాల పంటలను పండిస్తూ సమీకృత, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు పెద్దతిప్పసముద్రం మండలానికి చెందిన ఓ సన్నకారు యువరైతు. పెద్దతిప్పసముద్రం మండలం రంగసముద్రం పంచాయతీ విసనకర్రవాండ్లపల్లెకు చెందిన యువ రైతు శ్రీనివాస్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో ఇంటర్మీడియట్ చదువుతూ వ్యవసాయంపై మక్కువతో ఈ రంగంలోకి దిగాడు. అతడికి ఉన్న నాలుగెకరాల పొలంలో మూడెకరాల్లో వివిధ రకాల మొక్కలను పెంచుతున్నాడు. అర ఎకరా భూమిలో మునగ సాగు చేయాలని భావించి దక్షిణాఫ్రికా నుంచి రూ.45 వేలు వెచ్చించి ము నగ గింజలను తెప్పించి నారు పోసి సంవత్సరం క్రితం నాటించాడు. ఆ మునగ పంట ఇప్పుడు మంచి దిగుబడి ఇస్తోంది.

సేంద్రియ పద్ధతుల్లో 30 రకాల చెట్ల పెంపకం

సేంద్రియ పద్ధతులను అవలంభించి 2 ఎకరాల్లో రాజమండ్రి నుంచి టెంకాయ చెట్లు గంగాబోండ, రామ్‌గంగా, చెనంగి, రెడ్‌బోండా, కోడ్ కోకోనట్ ట్రీ, పర్మామెడ్‌ట్రీ, మోడ్‌గ్రీన్, మోడ్ ఆరెంజ్, మాలయాన్‌గ్రీన్, టీఎక్స్‌డి, కూట్టానట్టై, మాండ్యా అనే వివిధ రకాల టెంకాయచెట్లు 300 పైగా సాగు చేశాడు. పండ్ల చెట్లు అయిన గ్రీన్ అవకాడో, బ్లాక్ అవకాడో, వాటర్ ఆపిల్, బ్లాక్ సపోట, ఆరెంజ్, అంజీర, బిర్యానీ ఆకు, యాలక్కీ, బ్లాక్ మిరియాలు, వెనీలా, వంటి పండ్ల సాగు, మహాగని చెట్లు 500 మొక్కలకు పైనే సాగు చేశాడు.

నిమ్మ, దానిమ్మ, మొక్కలు ఏపుగా పెరుగుతున్నాయి. టెంకాయ చెట్లు మూడు నుంచి నాలుగు లీటర్ల కొబ్బరి నీళ్ల కలిగి ఉంటాయని తనకు దక్షిణాఫ్రికాలో తెలిపారని, అందుకే అక్కడి నుంచి తెప్పించి నాటినట్లు తెలిపారు. టెంకాయ చెట్లు రెండు మూడేళ్లలో కాపుకు వస్తాయని ఆ రైతు తెలిపాడు. 60కి పైగా టేకు మొక్కలు కూడా పెంచుతున్నాడు. ఇలా ఎక్కడా లేని రీతిలో అత్యధిక మొక్కలను పొలంలో ఆ రైతు చక్కగా సాగు చేశాడు. ముఖ్యంగా ఈ పంటలకు దిబ్బ ఎరువులు, వివిధ రకాల ఆకులతో తయారు చేయబడిన ఎరువులను మాత్రమే వినియోగిస్తున్నాడు. వివిధ రకాల ఆకులను కోసి పొలంలోనే ఓ పెద్ద గొయ్యి తీసి వాటిని కప్పి పెట్టి వాటిని బాగా కుళ్లబెట్టిన తరువాత దానిని ఎరువుగా వినియోగిస్తున్నాడు. దాదాపు ఆ యువరైతు ఇప్పటికే రూ.7 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టి వివిధ రకాల మొక్కలను వివిధ ప్రాంతాల నుంచి తెప్పించి సమీకృత వ్యవసాయం విధానంతో ఇక్కడ సాగు చేస్తుండడం విశేషం. మూడు ఎకరాల పొలంలో ఇన్ని రకాల చెట్లు, పంటలు సాగు చేస్తుండడం ఈ ప్రాంతంలో విశేషంగా చెప్పుకుంటున్నారు. సమీకృత, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఇలాంటి యువ రైతులకు ప్రభుత్వం చేయూతనందిస్తే సేంద్రియ వ్యవసాయం మరింత విస్తృతంగా ఇంకా పలువురు రైతులు చేపట్టేందుకు అవకాశాలు మెరుగవుతాయి.



విరగ్గాసిన మునక్కాయలు



ఏపుగా పెరుగుతున్న మహాగని మొక్కలు



అవకాడో



యువ రైతు శ్రీనివాస్

గేదెలు, ఎద్దుల అక్రమ తరలింపు

- వాహనాన్ని అడ్డుకున్న టీడీపీ, బీజేపీ నాయకులు
- 28 గేదెలు, ఎద్దులు స్వాధీనం ● పోలీస్‌స్టేషన్‌కు తరలింపు



ఒకే లారీలో ఆవులు, గేదెలను కుక్కి తరలిస్తున్న దృశ్యం

సుండుపల్లె, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా గేదెలు, ఎద్దులను తరలిస్తున్న వాహనాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై మంగళవారం కూటమి నాయకులు, స్థానికులు అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు లారీలో ఉన్న 19 గేదెలు, 9 ఎద్దులను కిందికి దింపి పాత పోలీస్‌స్టేషన్ ఆవరణలోనికి తరలించారు.

గుంటూరు జిల్లా వినుకొండ నుంచి పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలానికి వాటిని తరలిస్తున్నట్లు విచారణలో తేలిందని, ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చామని, కోర్టు అనుమతితో ఆయా పశువులను గోశాలకు తరలిస్తామని వివరించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డెయ్యరాజు, టీడీపీ నాయకులు సోమిశెట్టి మస్తాన్‌బాబు, రామరాజు, గంటల సిద్దయ్య, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు గేదెల అపహరణ

మండలంలో మడితాడు గ్రామ పంచాయతీ నడింతురకపల్లికి చెందిన సాబ్‌జాన్, మడితాడుకు చెందిన జయపాల్‌కు చెందిన రెండు గేదెలు సోమవారం అర్ధరాత్రి అపహరణకు గురైనట్లు బాధితులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వాటి విలువ ఒక్కొక్కటి సుమారు రూ.50 వేలు ఉంటుందని రైతులు తెలిపారు.

నిర్మలగిరి కాలనీలో వరుస చోరీలు



బీరువా పగులగొట్టిన దొంగలు

సిద్దవటం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కడప-చెన్నై జాతీయ రహదారిలోని కిరాణాషాపు, నిర్మలగిరి కాలనీలోని గృహంలో సోమవారం రాత్రి దొంగలు నగదు అపహరించుకు వెళ్లారు. సోమవారం రాత్రి ఇంటికి తాళాలు వేసి పక్కనే ఉన్న తన కుమారుడు ఇంటికి వెళ్లానని మంగళవారం ఉదయం వచ్చేసరికి తాళాలు పగులగొట్టి బీరువాలో ఉన్న పొదుపు మొత్తం రూ.8 వేలు అపహరించుకు వెళ్లారని లక్ష్మమ్మ తెలిపింది. అలాగే దుకాణం తాళాలు తొలగించి 4 వేల రూపాయలు, కొన్ని వస్తువులు తీసుకెళ్లారని కిరాణాషాపు యజమాని నరసయ్య తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని ఏఎస్‌ఐ సుబ్బరామచంద్ర తెలిపారు.

మదనపల్లె బస్టాండులో వ్యక్తి మృతి

మదనపల్లె అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మూర్ఛ వ్యాధితో మదనపల్లెలోని బెంగళూరు బస్టాండ్‌లో వ్యక్తి మృతి చెందాడు. టూటౌన్ పోలీసుల కథనం మేరకు కదిరి పట్టణం నానాదర్గా వీధికి చెందిన సాబ్‌జాన్ కుమారుడు సాదిక్‌వల్లి పదిరోజుల క్రితం మదనపల్లె పట్టణంలోని దక్కిపేటలోని బంధువుల ఇంటికి వచ్చాడు. సోమవారం రాత్రి ఉరుసు సందర్భంగా బయటకు వచ్చి బెంగళూరు బస్టాండ్‌లో మూర్ఛ వ్యాధితో కుప్పకూలి అక్కడే మృతి చెందాడన్నారు. టూటౌన్ పోలీసులు మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికిలోని మార్చురికి తరలించారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారని తెలిపారు.

పటిష్టంగా ఎంఎస్‌ఎంఈల సర్వే

ప్రతి ఎంఎస్‌ఎంఈ 'ఉద్యం' రిజిస్ట్రేషన్‌లో నమోదు కావాలి : కలెక్టర్ శ్రీధర్



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఎంఎస్‌ఎంఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఎంఎస్‌ఎంఈల సర్వే అంశంపై జిల్లా పరిశ్రమల శాఖ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎంఎస్‌ఎంఈ సర్వే-2024ను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందని, అందువల్ల అన్ని పరిశ్రమలు, సేవా రంగాలు, వ్యాపార సంస్థలు ఉద్యం రిజిస్ట్రేషన్‌లో నమోదు కావాలని తెలిపారు. ముఖ్యంగా క్షేత్రస్థాయి సర్వేలో భాగంగా డివిజన్ స్థాయిలోని ట్రేడ్ అసోసియేషన్లను భాగస్వామ్యం చేసి అవగాహన సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసుకునేందుకు పరిశ్రమలశాఖ అధికారులు, కమర్షియల్ ట్యాక్స్ శాఖతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ అధికారి కృష్ణారావు, జీఎస్‌డబ్ల్యుఎస్ అధికారి లక్ష్మీపతి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకే ఉల్లాస్

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యం అని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ చామకూరి శ్రీధర్, వయోజన విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించిన అక్షర వెలుగులు, మార్గదర్శినిలు, వాల్ స్టిక్కర్ క్యాలెండర్లు అటెండెన్స్ రిజిస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది అన్నమయ్య జిల్లాలో వందశాతం అక్షరాస్యత సాధించి రాష్ట్రంలో ఒక రోల్ మోడల్‌లా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, రాయచోటిలోని డైట్‌లో అన్నమయ్య జిల్లాలోని ఎంపీడీవోలు, ఏపీఎంలకు ఉల్లాస్ కార్యక్రమంపైన జిల్లా స్థాయి ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగిందని, జిల్లాలో అభ్యాసకులుగా నమోదైన 13,767 మందిని లక్షరాస్యులుగా చేయడమే లక్ష్యంగా ఎంపీడీవోలు, ఏపీఎంలు శిక్షణ పొందారని కలెక్టర్‌కు వివరించారు. కార్యక్రమంలో వయోజన విద్యా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- జిల్లా సైనిక సంక్షేమ అధికారి రజాక్



సమావేశంలో మాట్లాడుతున్న రజాక్

మదనపల్లె, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మాజీ సైనికులు, వారి కుటుంబ సంక్షేమానికి అన్నివేళలా సహాయ సహకారాలు అందిస్తామని కడప జిల్లా సైనిక సంక్షేమ అధికారి రజాక్ తెలిపారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు కంచెర్ల శ్రీనివాసులునాయుడు ఆధ్వర్యంలో మదనపల్లెలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ సైనికులు, వారి కుటుంబానికి ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, రాయితీ, అభివృద్ధి పథకాలను వివరించారు.

కొత్తగా ఉద్యోగ విరమణ చెందిన సైనికులకు ఐడెంటిటీ కార్డు, కుటుంబ పెద్ద మరణిస్తే, భార్యకు, పిల్లలకు ఐడెంటిటీ కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలు మారిన నేపథ్యంలో కార్డులో కరెక్షన్లు చేసి కార్డులు జారీ చేస్తున్నట్లు చెప్పారు. మాజీ సైనికులు మరణిస్తే దహనక్రియలకు క్యాంటిన్ ద్వారా, జిల్లా వెల్ఫేర్ ద్వారా ఎంత మొత్తం వస్తుందో, దాన్ని ఎలా తీసుకోవాలో తెలిపారు. లైఫ్ సర్టిఫికెట్ పొందడం, హాస్పిటల్‌లో చేరితే వైద్యం పొందడానికి చేసుకునే దరఖాస్తు, తదితర అంశాలను వివరించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, మరో వైపు వారి సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో మాజీ లెఫ్టినెంట్ కర్నల్ బాషా, వైస్ ప్రెసిడెంట్ సి.లక్ష్మీనారాయణ, వెంకటస్వామి, ప్రతాప్‌రెడ్డి, సుబ్బరాయుడు, సభ్యులు బీమారెడ్డి, సురేష్‌బాబు, పి.వి.రెడ్డి, సత్యనారాయణ, రమణప్ప, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ డెలివరీలో వసూళ్లపై విచారణ



కంబాలపల్లెలో విచారిస్తున్న డీటీ వెంకటరెడ్డి

బి.కొత్తకోట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): గ్యాస్ ఏజన్సీ నుంచి వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేసే సిబ్బంది చేతివాటంపై సివిల్ సప్లైస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ వెంకటరెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్స్‌పల్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో డెలివరీ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు తేలింది.

లబ్దిదారులు ఉచితగ్యాస్ పథకం కింద చెల్లించాల్సిన రూ.839కి అదనంగా రూ.80 నుంచి రూ.150 వరకు వసూలు చేస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చింది. దీనిపై సమగ్ర విచారణ చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా జాయింట్ కలెక్టర్, జిల్లా సివిల్‌సప్లైస్ అధికారి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె సవిల్‌సప్లైస్ డీటీ బి.కొత్తకోట మండలంలో వినియోగదారులను విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అనంతరం స్థానిక గ్యాస్ ఏజన్సీ నిర్వాహకులు, డెలివరీ బాయ్‌లతో సమావేశమయ్యారు. అదనపు వసూళ్లకు పాల్పడి ప్రభుత్వ లక్ష్యానికి తూట్లుపొడవద్దని నిర్దేశించిన ధరను మాత్రమే వసూలు చేయాలని ఆదేశించారు. ఇకపై అదనపు వసూళ్లకు పాల్పడినట్లు రుజువైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

రాఘవరాజపురంలో చోరీ



దొంగలు పగలగొట్టిన బీరువా

రైల్వేకోడూరు(రూరల్), జనవరి 21 (ఆంధ్రజ్యోతి): తన ఇంట్లో దొంగలు పడి నగలు అపహరించుకు వెళ్లినట్లు మండలంలోని రాఘవరాజపురం పంచాయతీ నల్లరాళ్లమిట్టకు చెందిన మురళీమోహన్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌ఐ నవీన్‌బాబు సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మూడు రోజుల క్రితం కుటుంబసభ్యులతో కలసి ఊరికి వెళ్లిన బాధితుడు మంగళవారం ఇంటికి వచ్చి చూడగా తలుపులు పగులగొట్టి ఉండడం కనిపించిందని పోలీసులు తెలిపారు. బీరువాలో ఉన్న సుమారు 80 గ్రాముల బంగారు నగలు చోరీకి గురైనట్లు గుర్తించి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

రైల్వేకోడూరు(రూరల్), జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని శెట్టిగుంట గ్రామానికి చెందిన గంగయ్య (37) మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అతను మద్యానికి బానిస కావడంతో తరచూ కుటుంబంలో గొడవలు జరిగేవని కుటుంబసభ్యులు తెలిపారు. సోమవారం రాత్రి మద్యం తాగి ఇంట్లో నుంచి వెళ్లిన అతను మంగళవారం ఆటోలో మృతి చెంది కనిపించాడు. ఈ మేరకు గంగయ్య తల్లి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

కబ్జాకు గురైన ప్రభుత్వ భూమి పరిశీలన

- కబ్జా భూమిలో బోర్డు నాటిన అధికారులు ● స్టేటస్‌కో ఉందని తిరిగి తొలగింపు

బి.కొత్తకోట, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గట్టు రెవెన్యూ పరిధిలో భూకబ్జా జరిగిందంటూ వెళ్లిన ఫిర్యాదుపై మంగళవారం బి.కొత్తకోట రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. తహసీల్దార్ మహమ్మద్ అన్సారీ కథనం మేరకు వివరాల్లోకెళితే... గ్రామంలోని సర్వే నెంబరు 1117లో 4.53 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని రెడ్డెప్ప కబ్జా చేసి, తన స్వాధీనంలో ఉంచుకున్నాడని ఆరోపించారు.

దానికి విముక్తి కల్పిస్తే ప్రభుత్వ భవనాల నిర్మాణానికో, పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వడానికో ఉపయోగ పడుతుందని అదే గ్రామానికి చెందిన నరసింహులు కలెక్టర్‌కు పీజీఆర్‌ఎస్ ఫిర్యాదు చేశాడు. దీంతో ఈ ఫిర్యాదుపై విచారణ చేసి ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ నుంచి ఆదేశాలు అందాయి. మంగళవారం తహసీల్దార్ మహమ్మద్ అన్సారీ, ఆర్‌ఐ వీరాంజనేయులు, వీఆర్వో రాంప్రసాద్ గట్టు గ్రామానికి వెళ్లి ఆ భూమిని స్వాధీనం చేసుకుని, ఇది ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడానికి ప్రయత్నించారు. ఇంతలో భూమి ఆక్రమించినట్టు చెబుతున్న వ్యక్తి అక్కడికి వచ్చి, ఆ భూమిని అనాదిగా సాగు చేసుకుంటున్నామని, దీనిపై స్టేటస్‌కో ఉన్నట్టు కోర్టు ఆదేశాల ప్రతిని చూపాడు. దీంతో బోర్డును తొలగించారు. ఫిర్యాదు వచ్చిన భూమిపై కోర్టు యథాతథస్థితిని కొనసాగించాల్సిందిగా ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు.

రోప్ స్కిప్పింగ్‌లో ప్రతిభ

- మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పతకాల పంట
- జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ప్రత్యేక శిక్షణలో విద్యార్థులు



రోప్ స్కిప్పింగ్ ఆడుతున్న విద్యార్థులు



రోప్ స్కిప్పింగ్‌లో పతకాలు సాధించిన విద్యార్థులు

రైల్వేకోడూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రోప్ స్కిప్పింగ్ (తాడుఆట)లో రైల్వేకోడూరుకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరుస్తున్నారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పోటీల్లో పాల్గొని అనేక పతకాలు సాధించారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనడానికి ప్రత్యేక శిక్షణ పొందుతున్నారు. రైల్వేకోడూరుకు చెందిన జోగినేని వైష్ణవి అండర్-14, 17, 19 విభాగాల్లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు, సిల్వర్ మెడల్స్ సాధించింది. నితీషకుమార్‌రాజు అండర్-14, 17, 19 విభాగాల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు, సిల్వర్ పతకాలు సాధించారు. జోషిత అండర్-19 విభాగంలో బ్రాంజ్, సిల్వర్ పతకాలు సాధించింది. సుమ అండర్-17, 19 విభాగాల్లో బ్రాంజ్, సిల్వర్ మెడల్స్ సాధించారు. విద్యార్థులకు ప్రతి రోజూ సాయంత్రం వేళలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. జోషిత, వైష్ణవి, నితీష్‌కుమార్ రాజు, సుమ త్వరలో లక్నోలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధం అవుతున్నారు.

జాతీయ స్థాయిలో విజయం సాధిస్తా



జాతీయ స్థాయి క్రీడల్లో విజయం సాధిస్తాను. గ్రామీణ స్థాయి నుంచి పోటీల్లో పాల్గొంటూ మండల, డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. మళ్లీ రాష్ట్ర స్థాయిలో పాల్గొని బంగారు పతకాన్ని సాధిస్తాను. ఇప్పటికే చాలా మెడల్స్ సాధించాను. ఇంకా సాధిస్తాను.

-జోగినేని వైష్ణవి

ప్రత్యేక శిక్షణ



రోప్ స్కిప్పింగ్ పోటీలకు వెళ్లే విద్యార్థులకు మంచి తీర్పేదు ఇస్తున్నాము. ఉదయం లేవగానే విద్యార్థులు వారి ఇళ్లలోనే ప్రాక్టీసు చేసి స్కూలుకు వస్తారు. క్లాసులు పూర్తి కాగానే మళ్లీ రోప్ స్కిప్పింగ్ లో మెలకువలు నేర్పిస్తాము. విద్యార్థులు ఈ క్రీడలో బాగా రాణించాలనే ఉద్దేశంతో స్పీడు పెంచేటట్లు శిక్షణ ఇస్తున్నాము.

-కట్టా వెంకటేష్, కోచ్

పాడి రైతుకు వెన్నుదన్నుగా...

- పశుసంపదపై ప్రత్యేక దృష్టి సారించిన కూటమి సర్కార్
- నెలాఖరు వరకు ప్రత్యేక పశు ఆరోగ్య శిబిరాలు
- రూ.1.020 కోట్ల విలువైన మందులు సరఫరా



రాచాయపేటలో మేకలకు నట్టల నివారణ మందులను తాపిస్తున్న పశుసంవర్ధకశాఖ జేడీశారదమ్మ, పక్కన డీడీ రమణయ్య

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాడి రంగం, పశుసంపదపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉచితంగా పశుగ్రాస పెంపకానికి ఉపాధి నిధులు సమకూర్చింది. పశువులు, జీవాలకు మినీ గోకులం షెడ్లను మంజూరు చేసింది. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజాప్రయోజన పనులు చేపట్టేందుకు పల్లె పండుగ పేరుతో సిమెంటు రహదారులు, ప్రహరీల నిర్మాణంతోపాటు పాడి పశువులకు ఉపయోగపడేలా గోకుల షెడ్ల నిర్మాణాలను చేపట్టింది. దీంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తం చేస్తున్నారు. పశుపోషణకు అవసరమైన మౌలిక వసతులకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేయడంతో పాడి రైతుల్లో సంబరాలు మిన్నంటాయి. తాజాగా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి నెలాఖరు వరకు జిల్లా వ్యాప్తంగా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాల్లో గేదెలు, ఆవులు, ఎద్దులు, దూడలు, గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తాపించడం, వ్యాధి నిరోధక టీకాలు, పశుసంబంధిత వ్యాధులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు.

జిల్లా పశుసంపద

జిల్లాలో 1.80 లక్షల మంది ప్రత్యక్షంగా పాడి కలిగిన రైతులు ఉన్నారు. 3.99 లక్షల గేదెలు, 44 వేల ఆవులు, ఎద్దులు, 3.80 లక్షల మేకలు, 9.20 లక్షల గొర్రెలు ఉన్నాయి. జిల్లాలో 17 ప్రాంతీయ పశువైద్యశాలలలో 78 పశువైద్యశాలలు, 224 రైతు సేవా కేంద్రాల పరిధిలో పశువైద్యాధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద పశువులకు కూడా ఈసారి నట్టల నివారణ మందులను ప్రభుత్వం సరఫరా చేసింది. పశుఆరోగ్య శిబిరాల్లో పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందు పంపిణీ, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు చేపట్టారు. జిల్లాలో ప్రతి మండలానికి 2 నుంచి 3 బృందాలు ఈనెల చివరి వరకు అన్ని గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్య సేవలు అందిస్తున్నారు.

సమృద్ధిగా మందులు సరఫరా

జిల్లాలో ప్రత్యేక పశుఆరోగ్య శిబిరాల కోసం రూ.1.20 కోట్ల రూపాయల విలువగల నట్టల నివారణ మందులు ప్రభుత్వం నుంచి సరఫరా అయ్యాయి. వీటిలో పెద్దపశువుల కోసం రూ.67 లక్షలు, దూడల కోసం రూ.5 లక్షలు, మేకలు, గొర్రెల కోసం రూ.30 లక్షలు విలువచేసే మందులు కేటాయించారు. వీటిని అన్ని కేంద్రాలకు చేరవేసినట్లు పశుసంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ సి.శారదమ్మ తెలిపారు. వీటితోపాటు జిల్లాకు రెగ్యులర్‌గా రావాల్సిన క్వార్టర్లీ వాటా కింద రూ.1.30 కోట్ల రూపాయల మందులు కూడా సరఫరా అయ్యాయని, అవసరమైతే వీటిలో నుంచి కూడా వైద్యశిబిరాలకు చికిత్స కోసం మందులను వినియోగిస్తామని వివరించారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద జాతీయ కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగా దూడల ప్రదర్శనకు నిధులు మంజూరయ్యాయి. జిల్లాలో నిర్వహిస్తున్న 20 క్యాంపుల్లో ఒక్కో క్యాంప్‌కు రూ.12 వేలు చొప్పున మొత్తం రూ.2.40 లక్షలు విడుదల చేశారని తెలిపారు. ఈ శిబిరాల్లో దూడలకు నట్టల నివారణ మందులు, విటమిన్-ఎ, టీకాలు, సమృద్ధిగా దూడల పెరుగుదలకు లివర్‌టానిక్స్, కాల్షియం టానిక్, మట్టి తినకుండా సాల్ట్‌లిక్స్‌తోపాటు రైతులను ప్రోత్సహించడంలో భాగంగా ప్రోత్సాహక బహుతులను అందిస్తున్నట్లు వివరించారు. గోడపత్రాలు, అవగాహన సదస్సుల ద్వారా ప్రచారం చేస్తూ అందిస్తున్న ఈ సేవలను పాడి రైతులు, పోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రారంభమైన పీజీ పరీక్షలు

- తొలిరోజు 96 శాతం మంది హాజరు


పరీక్షలను పరిశీలిస్తున్న వైస్ చాన్సలర్ క్రిష్ణారెడ్డి, తదితరులు

కడప ఎడ్యుకేషన్ జనవరి 21, (ఆంధ్రజ్యోతి): వైవీయూ పీజీ కళాశాల విద్యార్థులకు ప్రథమ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు 96 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. మంగళవారం వైవీయూ ప్రాంగణంలోని ఏపీజే అబ్దుల్‌కలాం గ్రంథాలయంలో జరుగుతున్న పరీక్షలను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ క్రిష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రఘునాథరెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి క్రిష్ణారావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. పరీక్షల నిర్వాహణపై సూపరింటెండెంట్ ప్రొఫెసర్ కాత్యాయినిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీసీ మాట్లాడుతూ తొలిరోజు 560 మంది విద్యార్థులకు 540 (96 శాతం) మంది హాజరయ్యారన్నారు. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అడిషినల్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ మునికుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

పీజీ ప్రవేశాలకు కౌన్సెలింగ్...



కడప ఎడ్యుకేషన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): వైవీయూ 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ ప్రవేశాలకు సంబంధించి కౌన్సెలింగ్ మంగళవారం ప్రారంభమైంది. అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థుల అర్హత పత్రాల పరిశీలన సీట్ల కేటాయింపు జరిగింది. కౌన్సెలింగ్ కేంద్రాన్ని వైస్ చాన్సలర్ క్రిష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి, పరీక్షల నిర్వహణాధికారి కేఎస్‌వీ క్రిష్ణారావ్ సందర్శించారు. వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం 2020 ప్రకారం నాలుగేళ్ల ఆనర్స్ డిగ్రీ పూర్తిచేసుకున్న వారికి లేటరల్ ఎంట్రీ విధానంలో యేడాది పీజీ డిగ్రీకి తొలిసారిగా ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ వి.రామకృష్ణ, గణేష్‌నాయక్, మునికుమారి సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని వ్యాపారి మృతి


మృతదేహం వద్ద విలపిస్తున్న భార్య

పుంగనూరు రూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం అదుపు తప్పి పుంగనూరు సమీపంలో విద్యుత్ స్తంభాన్ని ఢీకొని మంగళవారం అన్నమయ్య జిల్లాకు చెందిన బొంతల వ్యాపారి మృతి చెందాడు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం బోయనపల్లెకు చెంది న రంగయ్య కుమారుడు శ్రీనివాసులు(35) కొద్దిరోజుల క్రితం బొంతల వ్యాపారం కోసం పుంగనూరుకు వచ్చి నక్కబండ వద్ద ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం తన ద్విచక్ర వాహనంలో వెళుతుండగా అదుపుతప్పి కరెంట్ స్తంభాన్ని ఢీకొన్నాడు. ప్రమాదంలో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెప్టిక్ ట్యాంక్ ప్రమాదంలో మరో వ్యక్తి మృతి


అరుణ్‌కుమార్ మృతదేహం

కడప క్రైం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కడప నగరం రామాంజనేయపురంలోని ఆచారి కాలనీలో సోమవారం సెప్టిక్ ట్యాంకు క్లీన్ చేస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. కాగా, రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బిక్కిరి అరుణకుమార్ (39) మంగళవారం మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్లు రిమ్స్ పోలీసులు తెలిపారు. అరుణ్‌కుమార్ మృతదేహాన్ని చూసిన కుటుంబసభ్యులు బోరున విలపించారు.

ముష్టి చెక్క, బెల్లం తిని మహిళ మృతి

సుండుపల్లె, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ముష్టి చెక్క, బెల్లం తిని మండలంలోని తాటిగుంటపల్లెకు చెందిన తుమ్మలరాజు సులోచన మృతి చెందినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఈమె ఒక్కోసారి ఇంట్లో నుంచి వెళ్లిపోతూ ఉంటుందని, అలాంటపుడు భర్త ఇంటికి పిలుచుకుని వచ్చేవాడని తెలిపారు. సోమవారం సాయంత్రం అస్వస్థతకు గురైన ఆమె తాను ముష్టి చెక్క తిన్నట్లు భర్త కుమార్‌రెడ్డికి చెప్పడంతో వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని, పరిస్థితి విషయంగా ఉండడంతో కడప రిమ్స్‌కు తీసుకెళ్లగా మంగళవారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

చాపాడు జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బసిరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రతాపరెడ్డి అనే ఉపాధ్యాయుడిని డీఈవో మీనాక్షి మంగళవారం సస్పెండ్ చేసినట్లు ఎంఈవో వంశీకృష్ణ తెలిపారు. ప్రతాపరెడ్డి విధులకు సక్రమంగా హాజరు కాకుండా, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించనందున సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు.

ఆదాయపు పన్నుపై వడ్డీ మినహాయింపు

- ఇన్‌కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్



మాట్లాడుతున్న ఇన్‌కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ శరత్‌బాబు

ప్రొద్దుటూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆదాయపు పన్ను వడ్డీ మినహాయింపుతో పాటు జరిమానాలు, శిక్షలను మాఫీ చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వివాద్ సె విశ్వాస్ పథకాన్ని పన్ను చెల్లింపుదారులు వినియోగించుకోవాలని ఆదాయపు పన్ను అసిస్టెంట్ కమిషనర్ శరత్‌బాబు పిలుపునిచ్చారు. మంగళవారం ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో స్థానిక బుశెట్టి కల్యాణ మండపంలో వివిధ వాణిజ్య సంఘాలు, ఆదాయపు పన్ను చెల్లింపుదారుల సంఘాలకు వివాద్ సె విశ్వాస్ పథకం అడ్వాన్స్ టాక్స్‌పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో నెల్లూరు రేంజ్ ఆదాయపు పన్ను అడిషనల్ కమిషనర్ శరత్‌బాబు మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివాద్ సె విశ్వాస్ పథకం తీసుకువచ్చారన్నారు. ఈ పథకం ద్వారా అప్పీల్ దాఖలు చేసిన పన్ను చెల్లింపుదారులు జనవరి 31 లోపు దరఖాస్తు చేయాలన్నారు. ఈ పథకం వలన ఆదాయపు పన్నుకు వడ్డీ మిన హాయింపుతో పాటు పెనాల్టీలు, శిక్షలు మాఫీ అవుతాయన్నారు. కేవలం పన్ను మాత్రమే చెల్లిస్తే సరిపోతుందన్నారు. అడ్వాన్స్ టాక్స్ పన్నుచెల్లింపు దారులు వారి వార్షిక ఆదాయంపై చెల్లించాల్సిన ఆదాయపు పన్ను నాలుగు విడతల్లో చెల్లించే అవకాశం కల్పించిందన్నారు. సదస్సులో ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్ వెంకటరమణ, ఇన్‌స్పెక్టర్ శశివర్ధన్, టాక్స్ బార్ అసోషియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ గుప్తా, ఉపాధ్యక్షుడు మేడా చంద్రశేఖర్, కడప చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు సాదుగోపాల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనరు చంద్రశేఖర్‌రెడ్డి


ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభించిన డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనరు చంద్రశేఖర్‌రెడ్డి

పులివెందుల టౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): డ్రైవింగ్ చేసేటప్పుడు మనసు, శరీరం ఒకే విధం గా పనిచేయాలని.. ఇతర ఆలోచనలతో వాహనాలు నడపరాదని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనరు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం పులివెందుల ఆర్టీవో కార్యాలయంలో ఆటోడ్రైవర్లు, ప్రైవేటు బస్సు డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన వాహనం నడిపే సమయంలో డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం వల్లనే రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. ఈనెల 31లోపు పన్ను లు చెల్లించకపోతే 30 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. అధికారుల కంటపడితే 200 శాతం అదనంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. వాహనదారులు గడువు ముందే పన్నులు చెల్లించాలన్నారు. పన్నులు చెల్లించడంలో ఏదైనా ఆన్‌లైన్ ప్రాబ్లం ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఎన్‌ఐసీ ఆధ్వర్యంలో ఫైర్‌సిబ్బంది సహకారంతో డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఏడీటీవోఆర్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సులు ఇచ్చేందుకు ప్రొద్దుటూరులో ప్రారంభించామన్నారు. దీని వల్ల అధికారుల ప్రమే యం లేకుండా డ్రైవింగ్ సామర్థ్యం బట్టి లైసెన్సు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ పద్ధతి వల్ల డ్రైవి ంగ్ బాగా చేసేవారు మాత్రమే లైసెన్సు పొందుతారు. పులివెందుల, కడప, బద్వేలులో కూడా త్వరలో ఈ పద్ధతి అమలు చేస్తామన్నారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా పర్మిట్లు, ఫిట్‌నెస్ లేకుండా తిరుగుతున్న 60 వాహనాలను గుర్తించి.. వాటి నుంచి రూ.12లక్షల పన్నులు వసూలు చేశామన్నారు. వాహనం నడిపే డ్రైవరుకు కంటి చూపు ఎంతో అవసరమని, వత్తిడి తగ్గించేందుకు డ్రైవర్లకు ఈ మాసోత్సవాల్లో కంటి పరీక్షలు నిర్వహించడం జరుగతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు ప్రైవేటీకరణ చేస్తామని చెప్పడం అవాస్తవమన్నారు. మత్తుపానీయాలు సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఉందన్నారు. డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవర్ల భద్రతా దృష్ట్యా ఏటా జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆర్టీఏ కార్యాలయంలో తనిఖీల్లో పట్టుబడిన వాహనాలను పరిశీలించి... ఆటోలు, లారీలకు త్వరలో వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పులివెందుల మోటరు వెహికల్ ఇన్‌స్పెక్టరు బీవీ ప్రసాద్, ఎంవీఐ జిల్లా స్క్వాడ్ వై.ప్రసాద్, డాక్టర్ బాలాంజనేయులు, ఆర్టీసీ ఎంఎఫ్ శ్రీకాంత్, ఆటో డ్రైవర్లు, స్కూలు బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

ఒకే రోజు 16 గ్రంథాల ఆవిష్కరణ

కడప కల్చరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : కడప ఐఎంఏ హాలులో ఫిబ్రవరి 8, 9వ తేదీలలో జరుగనున్న జిల్లా రచయితల మహాసభలలో ఒకేరోజు, ఒకే వేదికపై 16 గ్రంథాలను ఆవిష్కరించడం జిల్లా చరిత్రలో ఒక అపురూప సన్నివేశమని జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. ఆ సభలలో తాను రచించిన శ్రీ శివభక్తేంద్రస్వామి, రామాయణ భారత భాగవతాల్లో కొన్ని పాత్రలు, అలాగే కల్లూరు బాల ఎల్లారెడ్డి రచించిన వల్లభాపురం (వల్లూరు) ఆణిముత్యాలు, డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి గండికోట విజయం, జార్జి జ్యోతికి చెందిన ఆగంతకుడు, మందల సుభాష్ చంద్రబోస్‌కు చెందిన సుమ శతకం, బుద్ధ శతకం, పసలోడి పద్యాలు, మశక త్యాగం, ప్రేమయోగం, డాక్టర్ తమ్మిశెట్టి వెంకటనారాయణ శ్రామిక కథలు, స్త్రీ చైతన్యం డాక్టర్ వి.సలీంబాషా గారి సమీచీనం (కవితాసంపుటి), ఏవీఎస్ రాజు గారి నటనాగమనం (అభినందన సంచిక), జిల్లా రచయితల సంఘం ప్రచురించిన విద్యార్థినుల కవితా సంపుటి, గద్వాల సోమన్న గారి హృదయరాగాలు (బాలగేయాలు) తదితర గ్రంథాలను ఆవిష్కరించడం జరగుతుందన్నారు. మహాసభల ప్రారంభ కార్యక్రమానికి అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం మాజీ న్యాయమూర్తి జస్టిస్ నాగార్జునరెడ్డి, తెలుగు భాషాభిమాని డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, ప్రసిద్ధ అవధాని నరాల రామారెడ్డి, ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు సభలకు రానున్నట్లు వెల్లడించారు.

కార్పొరేషన్లకు కాసుల పంట




- కూటమి ప్రభుత్వం నిధుల కేటాయింపు
- 8 కార్పొరేషన్లకు రూ.26.84 కోట్ల రాయితీ
- 224 యూనిట్లకు దరఖాస్తుల ఆహ్వానం

కడప ఎన్టీఆర్ సర్కిల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల తర్వాత పలు కార్పొరేషన్లకు కాసుల పంట పండుతోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన కార్పొరేషన్లకు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించడంతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటోంది. 8 కార్పొరేషన్లకు 2,170 యూనిట్లకు రూ.23.94 కోట్లు రాయితీని స్వయం ఉపాధి కింద రుణాలు అందించేందుకు ప్రభుత్వం జిల్లాకు కేటాయింపు చేసింది. యూనిట్ కాస్ట్‌లో 50శాతం సబ్సిడీని లబ్ధిదారులు పొందే అవకాశలు ఉన్నాయి. మరో 50 శాతం బ్యాంకు నుంచి రుణాలు పొంది యూనిట్లు ఏర్పాటు చేసి స్వయం ఉపాధి పొందేందుకు లబ్ధిదారులను వివిధ కార్పొరేషన్ అధికారులు ఎంపిక చేయనున్నారు. ఈ రుణాలు పొందేందుకు బీసీ, ఈబీసీ, కాపు కులాలకు చెందిన వారు అర్హులుగా అధికార యంత్రాంగం పేర్కొంటుంది. అదేవిధంగా చౌక ధరలకే ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో జిల్లాలో 73 జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ.2.92 కోట్లు సబ్సిడీ జిల్లాకు విడుదల చేసింది. మరో రూ.2.92 కోట్లు బ్యాంకుల ద్వారా యూనిట్ల స్థాపనకు అధికార యంత్రాంగం ఔత్సాహికులైన యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. వెనుకబడిన తరగతుల ఉపకులాలకు సంబంధించి 1550 యూనిట్లకు రూ.15.50 కోట్ల రాయితీ విడుదల చేసింది. అదే విధంగా 32 జనరిక్ మందుల షాపుల ఏర్పాటుకు రూ.1.24కోట్ల రాయితీ కింద నిధులు కేటాయించారు. ఈబీసీ కార్పొరేషన్‌కు 74 యూనిట్లకు రూ.64లక్షల రాయితీ నిధులను కేఆయింపు చేశారు. 14 జనరిక్ మందుల షాపు ఏర్పాటుకు రూ.56లక్షలు రాయితీ కేటాయించారు. కమ్మ కార్పొరేషన్‌కు 27 స్వయ ఉపాధి యూనిట్లకు గాను రూ.23.5లక్షల రాయితీ కేటాయించారు. నాలుగు జనరిక్ మందుల షాపుల స్థాపన కోసం రూ.16 లక్షలు రాయితీ ఇవ్వనున్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ పరిధిలో 17 మందికి స్వయం ఉపాధికి రూ.14.50 లక్షలు, జనరిక్ మందుల షాపుల స్థాపన కోసం మూడు యూనిట్లకు రూ.12లక్షలు రాయితీని కేటాయించారు. క్షత్రియ కార్పొరేషన్ పరిధిలో 16 మంది స్వయం ఉపాధికై రూ.14లక్షలు, జనరిక్ మందుల షాపుల స్థాపనకు మూడు యూనిట్లకు రూ.12లక్షల రాయితీ ఇవ్వనున్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ పరిధిలో 8 మందికి స్వయం ఉపాధి కోసం రూ.7లక్షలు, జనరిక్ మందుల షాపుల ఏర్పాటుకు ఒక యూనిట్‌కు రూ.4లక్షలు కేటాయించారు. కాపు కార్పొరేషన్ పరిధిలో 379 మందికి స్వయం ఉపాధికై రూ.6.36 కోట్ల రాయితీని కేటాయించారు.

త్వరలో అందుబాటులోకి వెబ్‌సైట్

బ్యాంకు అనుసంధాన రాయితీ రుణాలు పొందేందుకు త్వరలో వెబ్‌సైట్ అదుబాటులోకి రానుంది. వాస్తవంగా డిసెంబరు 8 నుంచి జనవరి 16 వరకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరాం. అయితే సాంకేతిక కారణాల వల్ల వెబ్‌సైట్ ఓపెన్ కాలేదు. అర్హులు ఎవరూ ఆందోళన చెందవద్దు. వెబ్‌సైట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత తదుపరి తేదీని ప్రకటిస్తాం.

-జయసింహ, ఈడీ, బీసీ కార్పొరేషన్



WANTED

కడప నగరంలోని ప్రముఖ నజ్‌ముల్ అమీన్ స్కూల్‌నందు 6 to 10 బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్స్ బోధించుటకు అనుభవం కల టీచర్స్ కావలెను. సంప్రదించండి: 77805 01017
Ajc-224628

10th,ఇంటర్,డిగ్రీ పాసయ్యే ఛాన్స్

చదువు మధ్యలో ఆపేసిన (లేదా) ఫెయిల్ అయిన వారికి 10th, ఇంటర్, డిగ్రీ పాసయ్యే ఛాన్స్ కలదు. కడప సెల్: 90105 01122.
Ajc-224694

WANTED TELECALLERS

Work from kadapa city qualification..inter (only ladies) attractive salary Cell 90104 43277
AJC-224695

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 224886

WANTED

SR Defence Academy Tirupati కి Kadapa నందు పని చేయుటకు అనుభవజ్ఞులైన Incharges, JL's PET'S and PRO'S కావలెను. Qual.: Any Degree. Cont: 90008 52892, 78933 18282.
AJT - 4932

ONE SITTING

Discontinued or ఫెయిలైన విద్యార్థులకు సం॥లో పాస్ అయ్యే అవకాశం.10th / Inter / Degree / PG / Diploma/ B.Tech./ LLB / Certificate Courses, UGC Regd. Universities, Sri Sai Education, Kadapa, Cell : 98855 11226
Ajc-224629

ONE SITTING

10th/Inter / Degree / P.G. MPC / BiPC, M.Bi.P.C. /C.E.C., B.A., B.Com., B.Sc. (C), M.A., M.Com., M.Sc (C), B.Tech (All). Exams : March / October. SEA Academy, Y Junction, Kadapa. Cell : 99493 93809, 76740 90494
AJC-224700

ఫిలిం యాక్టర్స్ కావలెను

షార్ట్ ఫిలిం కొరకు చైల్డ్ యాక్టర్స్ మరియు యంగ్ యాక్టర్స్ కావలెను. ఆసక్తిగల యువకులు షార్ట్ ఫిలింలో నటించే అవకాశం కలదు. ఎవరైన యాక్టింగ్ చేయుటకు ఉత్సాహం, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు. సెల్: 91004 75355
Ajc-224699

CHANGE OF NAME

I, PATHAN ASLAM (Old name), D.No: 4/178-G3, GANAPATHI NAGAR, NEELIPALLI ROAD, NANDALUR (M), ANNAMAYYA Dist, A.P., hereby changed my name as PATAN ASLAM KHAN (New name), S/O PATHAN ADAM KHAN, As per my Aadhar card.
AJC-000

ఆంధ్రజ్యోతిలో ప్రకటనల కోసం సంప్రదించండి

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

దోమల నియంత్రణ అందరి బాధ్యత



వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

వేముల, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : దోమల నివారణ అందరి బాధ్యత అని సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. మంగళవారం వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొండ్రెడ్డిపల్లెలో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారీ చేయించారు. ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపూతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్‌కు అందజేయాలన్నారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించాలన్నారు. సీహెచ్‌వో రెడ్డెమ్మ మాట్లాడుతూ నీటి తొట్లు, డ్రమ్ములపై మూతలు ఉంచాలని, దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, రమేశ్, విజయభారతి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram City Union Finance Limited, Kadapa -I Branch issues the following notice to the general public. My client intend to grant loan-to **Pullala Cheruvu Gopal Reddy, S/o, P. Eswar Reddy** resident of D.No. 1/79, Kothapalli, village and post, Khajipeta Mdl, Y.S.R Kadapa Dist. by mortgaging the below schedule mentioned property as security by way of equitable mortgage. As such if any-one has any claims, objections, charges or mortgages, sale agreements, court attachments, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice, otherwise matter objections will not bind on my client in this regard **SCHEDULE OF THE PROPERTY**: Residential Vacant Site, situated in Y.S.R Dist and Mydukur sub - District, Khajipeta Mandal, K.Sunkesula Village panchayat, K.Sunkesula Village, fields. Y.S.R Kadapa Dist. Survey No. 647/1 an extent of Ac.0.28 cents. **Boundaries :** East : Executent remaining land and vanka kaluva, West : Rasta, North : Executent remaining land, South : Vanka Kalva

Yours faithfully

SHIAK KHAJA MOHIDDIN

M.A. M.Phil. BL., Advocate & Notary

PUBLIC NOTICE

Under the instructions of my client M/s Shriram City Union Finance Limited, Kadapa-I Branch issues the following notice to the general public. My client intend to grant loan to **Valayan Sahib Nizam Valli,** resident of **D.No. 4/205, Kondapeta village, Chennur Mdl. Y.S.R Kadapa Dist.** by mortgaging the below schedule mentioned property as security by way of equitable mortgage. As such. if anyone has any claims, objections, charges or mortgages, sale agreements, court attachments, court disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice, otherwise matter objections will not bind on my client in this regard. **SCHEDULE OF THE PROPERTY**: Residential Building bearing D.No. 4/205-A, situate in Bayanapalli @ Kondapet village, Chennur Mandal, YSR Kadapa Dt, Kadapa Rural Sub Dt, Kadapa. Kondapet vil. fileds, Survey No. 190, an extent of 70.55 sq yards **Boundaries;** East: House belongs to D.Seshaiah, West :Joint wall and House belongs to Sahib Gari Khadar Valli, North : House belongs to G.Subba Rayudu, South : Road

Yours faithfully

SHIAK KHAJA MOHIDDIN

M.A. M.Phil. BL., Advocate & Notary

అక్రమ లేఅవుట్లతో ఆదాయం కోల్పోతున్న ప్రభుత్వం

● పట్టించుకోని అధికారులు ● నష్టపోతున్న లబ్ధిదారులు

సికెదిన్నె, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఅవుట్లు వేసి స్థలాలను అధిక ధరలకు విక్రయించి జేబులు నింపుకుంటున్నారు. అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో లబ్ధిదారులు ఆ ప్లాట్లు కొనుగోలు చేసి నష్టపోతున్నారు. అసలు విషయం తెలిసిన తర్వాత వెనక్కు, ముందుకు అడుగు వేయలేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ వివరాలు ఇవీ...

చింతకొమ్మదిన్నె మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. చింతకొమ్మదిన్నె మండలం కడప నగరానికి కూత వేటు దూరంలో ఉండడంతోపాటు మండలంలోని కొన్ని పంచాయతీలు కార్పొరేషన్‌లో విలీనం కావడంతో ప్రజలు ఆయా ప్రాంతాల్లో కొనుగోలు చేసేందుకు ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు. ఇదే అవకాశంగా భావించిన వ్యాపారులు అక్రమ లేఅవుట్లు వేసి నిబంధనలకు విరుద్ధంగా ప్లాట్లు నిర్మించి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్న సంఘటనలు వెలుగులోకి వస్తుండటంతో ఈ సమస్య పోలీస్‌స్టేషన్లతో పాటు పెద్ద మనుషుల వద్దకు వెళుతోంది.

నష్టపోతున్న రైతులు

రైతుల వద్ద నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారులు తక్కువ ధరకే భూములు తీసుకుని ప్లాట్లు వేసి అధిక ధరలకు విక్రయించుకుంటున్నారు. అయితే రైతులకు ఒక్కసారిగా డబ్బు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. తమ భూమి తమకు ఇవ్వాలని కొందరు రైతులు రియల్టర్లను వేడుకుంటున్నట్లు సమాచారం. అయితే రియల్టర్లు మరొకరి పేరుతో రిజిస్టరు చేయిస్తుండటంతో రైతులకు ఎంత మాత్రం న్యాయం జరుగుతుందో వేచి చూడాల్సిందేనని పలువురు పేర్కొన్నారు.





చింతకొమ్మదిన్నె మండల పరిధిలో అనుమతి లేని స్థలాల్లో వెలసిన ఇళ్లు.. లేఅవుట్లు

ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు

రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన రియల్టర్లు పక్కనే ఉండే డీకేటీని కూడా పట్టా భూములుగా చూపించి ప్లాట్లు వేసి అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో విషయం తెలియని లబ్ధిదారులు పట్టా అని నమ్మి మోసపోతున్నట్లు సమాచారం. అగ్రిమెంట్‌లో సైతం పట్టా నంబరు వేసి ఆ నంబరుపైకి అన్నట్లు రిజిస్టర్లు చేస్తున్నట్లు చెబుతున్నారు. తీరా స్థానికంగా విచారిస్తే డీకేటీ కొన్నట్లు తెలియడంతో లబ్ధిదారులు లబోదిబోమంటున్నారు.

అనధికారిక లేఅవుట్లు

చింతకొమ్మదిన్నె మండలంలో అనధికారిక లేఅవుట్లు ఉన్నట్లు గుర్తించి వాటికి నోటీసు ఇవ్వాలని తెలిపినట్లు సమాచారం. నిబంధనలకు విరుద్ధంగా చింతకొమ్మదిన్నె పంచాయతీలో 13 లేఅవుట్లు, పబ్బాపురంలో 14, తాడిగొట్లలో 26, పాపాసాహెబ్ పేటలో 3, కొప్పర్తిలో 18, బుగ్గలపల్లిలో 10 అనధికారిక లేఅవుట్లు వేసినట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. అవి కాక ఊటుకూరు, మామిళ్లపల్లె పంచాయతీల్లో కూడా దాదాపు 30-40 అనధికారిక లేఅవుట్లు వేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వాగులు, వంకలు, కాలువలు, దారులు లేకుండా ప్లాట్లలో కలుపుకుని సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరం.

అనుమతులు ఉన్న లేఅవుట్లను మాత్రమే కొనాలి

లబ్ధిదారులు కొనుగోలు చేసేటప్పుడు పంచాయతీ లేదా కార్పొరేషన్ అనుమతులు ఉన్న లేఅవుట్లు, నిబంధనలు సక్రమంగా ఉన్న లేఅవుట్లను మాత్రమే కొనుగోలు చే యాలి. నిబంధనలు సక్రమంగా లేని వాటిని కొనుగోలు చేసి మోసపోరాదు. ఒకటికి రెండుసార్లు లేఅవుట్ సర్వే నంబర్లు చెక్ చేసుకుని కొనుగోలు చేయాలి. మండలంలో నిబంధనలు పాటించని లేఅవుట్లు అధికంగా ఉన్నాయి. వాటిని కొని ప్రజలు ఇబ్బందులు పడవద్దు.

- కుల్లాయిబాబు, ఎంపీడీవో, చింతకొమ్మదిన్నె

అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకుంటాం

అక్రమ లేఅవుట్లపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటాం. రెవెన్యూ పరంగా ల్యాండ్ కన్వర్షన్ చేయించుకోవాలి. అదే విధంగా ఇతర నిబంధనలు కూడా తప్పనిసరిగా పాటించాలి. అలా నిబంధనలు పాటించని అనధికారిక లేఅవుట్లపై ఎవరైనా మా దృష్టికి తెస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.

-నాగేశ్వరరావు, తహసీల్దారు, చింతకొమ్మదిన్నె

లెనిన్‌కు నివాళులు

కడప(వినాయకనగర్), జనవరి21(ఆంధ్రజ్యోతి): సోషలిస్టు, రష్యా నిర్మాత, మహోపాధ్యాయుడు కామ్రేడ్ లెనిన్ 101వ వర్ధంతి వేడుకలను మంగళవారం పీడీఎస్‌యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న మాట్లాడుతూ రష్యాలో లెనిన్ సాధించిన విప్లవ పోరాట స్ఫూర్తి ఆదర్శమైందన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థను కూర్చి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించారన్నారు. భూమి కోసం, భుక్తికోసం, విముక్తి కోసం పోరాటం తప్ప మరోమార్గం లేదన్నారు. పీవైఎల్ జిల్లా నాయకుడు హమీవుల్లా, పీడీఎస్‌యూ నగర నాయకులు మనోజ్, రూపేశ్ పాల్గొన్నారు.

'పేదలకు అండగా కూటమి ప్రభుత్వం'

పులివెందుల టౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతారెడ్డి అన్నారు. మంగళవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు చికిత్స కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చు చేసిన వారికి సీఎం సహాయనిధి ద్వారా చేయూత నివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా సీఎం సహాయనిధి పొందిన లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడుకు, బీటెక్ రవికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్‌పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి'

కడప కలెక్టరేట్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): భారత దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్య్రం రాలేదని, అయోధ్యలో రామ మందిరం నిర్మాణ తరువాతే నిజమైన స్వాతంత్య్రం అని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలని పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీఖాన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాజీ కార్పొరేటర్ రంతుల్లా ఖాన్, బీసీ సెల్ జిల్లా మాజీ చైర్మన్ కుళ్లాయప్పలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ దేశంలో మత విద్వేషాలకు కారణమైన ఆర్‌ఎస్‌ఎస్‌ను నిషేధించాలన్నారు. భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడం బాధాకరమన్నారు. దేశ స్వాతంత్య్రం కోసం ఎందరో ప్రాణత్యాగం చేశారని, వారి త్యాగాలు వృథా అన్నట్లుగా అమానుష వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. దీనిపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశామన్నారు.



మాట్లాడుతున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అలీఖాన్

కడప బాలోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కడప(వినాయకనగర్), జనవరి21(ఆంధ్రజ్యోతి): కడప బాలోత్సవం వాల్‌పోస్టర్‌ను మంగళవారం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు ఆటపాటలు, చిత్రలేఖనం అవసరమన్నారు. బాలోత్సవం అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ చదువుతో కష్టపడే పిల్లలకు పండుగ ఆటవిడుపు, మహోత్సవం లాంటివన్నారు. రెండవ పిల్లల పండుగను విజయవంతం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజశేఖర్, రాహుల్, సత్యనారాయణ, రామక్రిష్ణారెడ్డి, శ్రీనివాసులు, సుందరయ్య, రమణారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచంపై ఉన్న పింఛన్‌దారుల పరిశీలన

● తొలిరోజు 37 మందికి పరీక్షలు

పులివెందుల టౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో మంచానికి, వీల్‌చైర్‌కు మాత్రమే పరిమితమై నెలవారీ రూ.15 వేలు పింఛను పొందుతున్న లబ్ధిదారుల అర్హతను పరీక్షించేందుకు మంగళవారం నుంచి వెరిఫికేషన్ ప్రారంభమైంది. ముగ్గురు వైద్యులు, ఒక డిజిటల్ అసిస్టెంటు, ఒక మెడికల్ ఆఫీసరుతో కూడిన బృందం మండలంలో ఈ ప్రక్రియ ప్రారంభించారు. ఆరోగ్య పింఛను పొందుతున్న లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించారు.



చెన్నారెడ్డికాలనీలో పోలియోతో ఉన్న దేవజ్యోతిని పరిశీలిస్తున్న వైద్య బృందం

కడప రిమ్స్ ప్రొఫెసర్ జనరల్ మెడిసిన్ డాక్టర్ శిలాభాను, ఆర్థోపెడిక్ డాక్టర్ రవి, డాక్టర్ నరసింహ, మెడికల్ ఆఫీసర్ స్నేహ ప్రత్యూష, డిజిటల్ అసిస్టెంటు శివశంకర్‌తో కూడిన వైద్య బృందం పింఛనుదారులను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి వచ్చిన పెన్షన్‌దారుల జాబితా ప్రకారం మండలంలో తొలిరోజు రూరల్ పరిధిలో ఎర్రబల్లె 2, కొత్తపల్లె 2, అచ్చివెల్లి 1, అలాగే మున్సిపాలిటీ పరిధిలో పెద్దరంగాపురం 1, సీయోనుపురం 3, చెన్నారెడ్డికాలనీ 4, బయమ్మతోట 1, మిస్సమ్మ బంగ్లా 1, గుంతబజారు 1, వెంకటాపురం 1, భాకరాపురం 4, కె.వెలమవారిపల్లె 1, ప్రశాంత్‌నగర్ 1, అంకాలమ్మపేట 1, నగిరిగుట్ట 3, శ్రీరామటెంపుల్ 3, రాజీవ్‌కాలనీ 1, ఎస్‌బీఐ కాలనీ 4, చిన్నరంగాపురం ఇద్దరు లబ్ధిదారులను తనిఖీ చేశారు. కాళ్లు, చేతులు కదలిక, ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి వివరాలు నమోదు చేశారు. మంచంపైనే ఉంటూ కదల్లేని పింఛనుదారులు మండలంలో మున్సిపాలిటీలో 37 మం ది వరకు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఆరోగ్యపింఛన్లు పొందుతున్న వారిని పరీక్షించే విషయంలో తగిన సూచనలు, సలహాలు అందించారు. అర్హులకు ఎలాంటి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా అనర్హులను గుర్తిస్తామన్నారు. దివ్యాంగుల పరిస్థితిని డాక్టర్లు మొబైల్‌యాప్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు పరిశీలనలో పాల్గొన్నారు.



నేడు కడప మండలంలో
విద్యాసంస్థలకు సెలవు

కడప ఎడ్యుకేషన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలో బుధవారం ఉదయం అయోధ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన శ్రీరాముని శోభాయాత్రను పురస్కరించుకుని కడప మండల పరిధిలోని అన్ని యాజమాన్యాల విద్యాసంస్థలకు సెలవు ప్రకటించినట్లు మండల విద్యాశాఖాధికారి గంగిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యాసంస్థలు తరగతులు నిర్వహించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు పింఛన్ల పరిశీలన

సికెదిన్నె, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): చింతకొమ్మదిన్నె మండలంలో బుధవారం ఆరోగ్య పింఛన్ల పరిశీలన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కులాయిబాబు తెలిపారు. చింతకొమ్మదిన్నె మండలం కొలుములపల్లె పంచాయతీలో 3, ఇప్పెంట-2లో 3, ఇప్పెంట-1లో 1, బుగ్గలపల్లె పంచాయతీలో 11, కొప్పర్తిలో 6, పాపాసాహెబ్‌పేటలో 3, తాడిగొట్లలో ఒకటి, మొత్తం 28 హెల్త్ పింఛన్లు వైద్యబృందంచే ఉదయం 9 గంటల నుంచి పరిశీలన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

బీజేపీ జిల్లా నూతన అధ్యక్షుడికి అభినందనలు



నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలుపుతున్న నాయకులు

కమలాపురం రూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): బీజేపీ నూతన జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన జంగిటి వెంకటసుబ్బారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు మండల అధ్యక్షుడు కిశోర్‌కుమార్‌రెడ్డి, మహిళా జిల్లా కార్యదర్శి ప్రశాంతిలు తెలిపారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షున్ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ కమలాపురం అసెంబ్లీ కన్వీనరు జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనను కలిసి అభినందనలు తెలిపామన్నారు. పార్టీ అభివృద్ధికి కమలాపురంనియోజకవర్గంలో బీజేపీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపామన్నారు. కమలాపురం ఓబీసీ అధ్యక్షుడు దండు బోయిన ఓబయ్య, విజయభాస్కర్ పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను ఉపయోగించుకోండి

కమలాపురం రూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): పశువైద్యశిబిరాలను ప్రతి రైతు ఉపయోగించుకోవాలని కడప డివిజను సహాయ సంచాలకులు రమణయ్య, కమలాపురం ఏడీఏ ఉత్తన్న తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని సముద్రంపల్లెలో నిర్వహించిన పశువైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలాపురం డివిజను పరిధిలోని పశువైద్యశాల పరిధిలో మంగళవారం నుంచి 31 వరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందులో భాగంగా కమలాపురం మండల పందిళ్లపల్లె, పెద్దచెప్పలి పశువైద్యశాల పరిధిలోని గ్రామాల్లో పశు ఆరోగ్యశిబిరం నిర్వహించామన్నారు. ఈ శిబిరాల్లో ఉచిత పశు వైద్యులచే ఉచిత వైద్యం తో పాటు తేలికపాటి శస్త్రచికిత్సలు నిర్వహిస్తారన్నారు. ఎద కు రాని, చూలు కట్టని పశువుల గర్భకోశ వ్యాధులకు పరీక్షలు చేస్తారన్నారు. గొర్రెలకు ఉచితంగా బొబ్బ వ్యాధి నివారణ టీకాలు అందిస్తామని పేర్కొన్నారు. పందిళ్లపల్లెలో జరిగిన పశువైద్య శిబిరంలో 20 పశువులకు సాధారణ చికిత్సలు, ఐదు గర్భకోశ వ్యాధుల కు చికిత్సలు, 60 పశువులకు నట్టల నివారణ మందు, 198 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డాక్టర్ మల్లిఖార్జునరెడ్డి, సచివాలయ ఏహెచ్‌ఏలు సుబ్బలక్ష్మి, శిరీష, జ్యోతి, ఆఫీసు సబార్డినేట్ పవనకుమారి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది



నేటి నుంచి ఆధార్ మొబైల్ కేంద్రాలు

కమలాపురంరూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆధార్ మొబైల్ కేంద్రాలను ఈ నెల 22 నుంచి 24 వరకు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారం నుంచి కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని 1వ సచివాలయం, టి.చదిపిరాళ్ల సచివాలయాల్లో ఆధార్ మొబైల్ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 1వ వార్డు సచివాలయంలో నిర్వహిస్తున్న ఆధార్ మొబైల్ కేంద్రంలో పెద్దచెప్పలి డిజిటల్ అసిస్టెంటు మునిక్రిష్ణ, చదిపిరాళ్ల కేంద్రంలో మధుసూదన్‌రావు ఆధార్ సేవలు అందిస్తారని తెలిపారు. 0-5 సంవత్సరాల పిల్లలకు ఆధార్ అప్‌డేట్‌తో పాటు ఆధార్ కార్డులో చిరునామా, ఫోటో మార్పు, ఆధార్ ఫోనునెంబరు లింకు, వేలిముద్రల అప్‌డేట్ చేయుట దితర సేవలు అందిస్తామని అన్నారు. కావున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

వల్లూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఘురాం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 0-6 సంవత్సరాల్లోపు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలతో పాటు ప్రైమరీ హైస్కూలు, కాలేజీ చదివే విద్యార్థులు కూడా బయోమెట్రిక్, ఆధార్ ఫోటో, ఫోను నెంబరు లింకేజీ, వేలిముద్రలు అప్‌డేట్ చేసేందుకు ఆధార్ కేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే శిబిరాలను స్థానిక పంచాయితీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేశామన్నారు. 22న తోళ్లగంగనపల్లె, 23న కొప్పోలు, 24న వల్లూరు, 27న తప్పెట్ల, 28న లేబాక, 29న దుగ్గాయపల్లె, 30న పైడికల్వ గ్రామాల సచివాలయాల్లో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశామని కావున సంబంధిత తల్లిదండ్రులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

రాహుకాల దీప కాంతుల్లో విజయదుర్గాదేవి ఆలయం



విజయదుర్గాదేవి సన్నిధిలో రాహుకాల పూజలు నిర్వహిస్తున్న భక్తులు (ఇన్‌సెట్) ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కడప కల్చరల్, జన వరి 21 (ఆంధ్రజ్యోతి): కడప నగరం బిల్టప్ సర్కిల్ సమీపంలో వెలసిన విజయదుర్గాదేవి ఆలయం మంగళవారం రాహుకాల దీప కాంతులతో ప్రకాశించింది. అమ్మవారి సన్నిధిలో రాహుకాల దీపాలను వెలిగించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో జిల్లా నుంచే కాకుండా రాయలసీమ, ఇతర జిల్లాల నుంచి కూడా హాజరయ్యారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు కాలసర్పదోష నివారణ పూజలు నిర్వహించారు. ఇలా చేయడం వల్ల ఆ తల్లి తమ కోర్కెలు తీర్చుతుందని అనంతపురం జిల్లా నుంచి వచ్చిన కృష్ణవేణి, లతమ్మ, సుబ్బమ్మ తదితరులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కడప - C.O.: 99854 04960 | పులివెందుల - S.R.: 95812 61647 | A.C.M.: 99854 11184

విజేతకు ఘనసన్మానం



గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థిని చిత్రాల జెస్సీ, సన్మాన సభలో మాట్లాడుతున్న విద్యార్థిని జెస్సీ, పక్కన ఆమె తల్లి జాస్లిన్

బ్రహ్మంగారిమఠం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రతిభకు పేదరికం అడ్డురాదని చిత్రాల జెస్సీ అనే విద్యార్థిని నిరూపించుకుంది. మండల కేంద్రంలోని కందిమల్లయ్యపల్లె ప్రభుత్వ మండల ప్రాథమిక బాలికల ఉన్నత పాఠశాలలో 9వతరగతి చదువుతున్న చిత్రాల జెస్సీ నిరూపించింది. ఇండో నేపాల్ జంప్‌రోప్ చాంపియన్‌షిప్- 2025 నంద్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి జంప్‌రోప్ పోటీల్లో బ్రాంజ్ మెడల్, మహారాష్ట్ర నాందేడ్‌లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించి ఇండో నేపాల్ జంప్‌రోప్ చాంపియన్ షిప్ -2025 పోటీలకు ఎంపికైంది. ఇటీవల జనవరి 5 నుంచి 9వతేదీ వరకు నేపాల్ దేశంలో జరిగిన జంప్‌రోప్ పోటీల్లో వివిధ దేశాలతో పోటీ పడి అండర్-14 బాలికల సైక్లింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని చిత్రాల జెస్సీ సాధించి మరోసారి ప్రతిభకు పేదరికం అడ్డురాదని నిరూపించింది. కాగా మంగళవారం పాఠశాల హెడ్మాస్టర్ నిర్మలాదేవి ఆధ్వర్యంలో గోల్డ్‌మెడలిస్ట్ చిత్రాల జెస్సీని బ్రహ్మంగారిమఠం ఐదురోడ్ల కూడలి నుంచి ర్యాలీగా పాఠశాలకు తీసుకువెళ్లారు. అనంతరం చిత్రాల జెస్సీని ఘనంగా శాలువా, పూలమాలలతో సన్మానించారు.

పేదకుటుంబం నుంచి వచ్చిన చిత్రాల జెస్సీ..: మండలంలోని రవీంద్రనగర్ గ్రామంలో ఉన్న తండ్రి చిత్రాల చిన్నసుబ్బరాయుడు, తల్లి జాస్లిన్ వీరికి ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి. జెస్సీ చెల్లెలు ఏడో తరగతి, అన్న పదోతరగతి చదువుతున్నారు. తండ్రి ఆటో డ్రైవరు, తల్లి ప్రతిరోజూ వ్యవసాయ కూలీ పనులకు వెళ్లి వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్నారు.

సబ్ ఇన్‌స్పెక్టరు కావాలన్నదే కోరిక..: అంతర్జాతీయ జంప్‌రోప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన విద్యార్థిని చిత్రాల జెస్సీ సభలో మాట్లాడుతూ సబ్ ఇన్‌స్పెక్టరుగా కావాలన్నదే తన కోరిక అని తెలిపారు.

ఆర్థికసాయం..: అంతర్జాతీయ జంప్‌రోప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన చిత్రాల జెస్సీ కుటుంబ సభ్యులకు మండల టీడీపీ నేతలు ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి రూ.25వేలు, వెల్లటూరు సాంబశివారెడ్డి, ఎంఈవో రూ.5వేలు అందించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవో డి.పుల్లయ్య, మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయురాలు పుష్పలత, తెలుగు అధ్యాపకులు లెక్కల కొండారెడ్డి,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

నేడు గండికోట బ్యాక్‌వాటర్‌లోకి చేపపిల్లలు విడుదల

కొండాపురం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): గండికోట బ్యాక్‌వాటర్‌లోకి బుధవారం చేపపిల్లలను విడుదల చేయనున్నట్లు మత్స్యశాఖ సహాయ అధికారి మల్లీశ్వరి తెలిపారు.ఉదయం 9.30 గంటలకు కొండాపురం పాత ఊరులోని పోలీస్‌స్టేషన్ దగ్గరలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి చేతులమీదుగా గండికోట బ్యాక్‌వాటర్‌లోకి చేపపిల్లలను వదులుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా మత్స్య శాఖ డీడీ శాంతి తో పాటు పలువురు అధికారులు హాజరవుతారన్నారు.

మహారాజశ్రీ బద్వేలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి (ఫాస్ట్‌ట్రాక్) వారి కోర్టులో
I.A. No. 77/2024 IN O.S. No. 140/2016
1) కొండా చెన్నారెడ్డి తండ్రి బాల చెన్నారెడ్డి, హిందూ, వయస్సు 71 సం., R/o బి.కోడూరు గ్రామం & మండలం, కడపజిల్లా
2) కొండా రామకృష్ణారెడ్డి తండ్రి బాల చెన్నారెడ్డి, హిందూ, వయస్సు 71 సం., R/o బి.కోడూరు గ్రామం & మండలం, కడపజిల్లా
3) కొండా శంకరరెడ్డి తండ్రి బాల చెన్నారెడ్డి, హిందూ, వయస్సు 64 సం., R/o బి.కోడూరు గ్రామం & మండలం, కడపజిల్లా
4) గుంత ఓబుల్‌రెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ, వయస్సు 71 సం.,
5) గుంత రామసుబ్బారెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 69 సం.,
6) గుంత బీమారెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 66 సం.,
7) గుంత నారాయణరెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 64 సం.,
8) గుంత కేశవరెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 61 సం.,
9) గుంత మాధవరెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 58 సం.,
10) వెంగళ వెంకటరెడ్డి తండ్రి లేట్ వెంకటరెడ్డి, హిందూ, 41 సం.
11) వెంగళ సుందర రామిరెడ్డి తండ్రి లేట్ రామిరెడ్డి, హిందూ, వయస్సు 36 సం.,
4 నుండి 11 వరకు అందరిది సాకిన్ మాధవ రాయునిపల్లె గ్రామం, బి.కోడూరు మం., కడపజిల్లా. - పిటిషనర్లు / వాదులు
V/s
7) బశెట్టి లక్ష్మికాంతసాయి తండ్రి లేట్ రామయ్య, హిందూ, ఆస్తి వలన జీవనం, వయస్సు 44 సం., R/o తూర్పు బ్రాహ్మణవీధి, బద్వేల్ టౌన్ & మండలం, కడపజిల్లా
9) బి. సుధామణి భర్త లోకేష్ తండ్రి లేట్ రామయ్య, హిందూ, భర్త పోషణ, వయస్సు 42 సం., R/o ద్వారకానగర్, కడపటౌన్, కడపజిల్లా - రెస్పాండెంట్లు/ప్రతివాదులు 7 మరియు 9
పై నెంబరులో 1వ ప్రతివాది చనిపోయినం దున 7,9 రెస్పాండెంట్లు అయిన మిమ్మలను వారసులుగా చేర్చుటకుగాను పై నెంబరు పిటిషన్‌ను దాఖలు చేసినారు. సదరు పిటిషన్‌లో రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైన ఆక్షేపణ లున్న యెడల 28-01-2025వ తేదీన ఉ॥ 10.30 గంటలకు రాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలసినది లేనంతట మీ పరోక్షముగా తీర్మాణించబడును.
డి. బ్రహ్మారెడ్డి, అడ్వకేట్, బద్వేలు.

మహారాజశ్రీ బద్వేలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి (ఫాస్ట్‌ట్రాక్) వారి కోర్టులో
I.A. No. 78/2024 IN O.S. No. 140/2016
1) కొండా చెన్నారెడ్డి తండ్రి బాల చెన్నారెడ్డి, హిందూ, వయస్సు 71 సం., R/o బి.కోడూరు గ్రామం & మండలం, కడపజిల్లా
2) కొండా రామకృష్ణారెడ్డి తండ్రి బాల చెన్నారెడ్డి, హిందూ, వయస్సు 71 సం., R/o బి.కోడూరు గ్రామం & మండలం, కడపజిల్లా
3) కొండా శంకరరెడ్డి తండ్రి బాల చెన్నారెడ్డి, హిందూ, వయస్సు 64 సం., R/o బి.కోడూరు గ్రామం & మండలం, కడపజిల్లా
4) గుంత ఓబుల్‌రెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ, వయస్సు 71 సం.,
5) గుంత రామసుబ్బారెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 69 సం.,
6) గుంత బీమారెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 66 సం.,
7) గుంత నారాయణరెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 64 సం.,
8) గుంత కేశవరెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 61 సం.,
9) గుంత మాధవరెడ్డి తండ్రి లేట్ ఓబుల్‌రెడ్డి, హిందూ 58 సం.,
10) వెంగళ వెంకటరెడ్డి తండ్రి లేట్ వెంకటరెడ్డి, హిందూ, 41 సం.
11) వెంగళ సుందర రామిరెడ్డి తండ్రి లేట్ రామిరెడ్డి, హిందూ, వయస్సు 36 సం.,
4 నుండి 11 వరకు అందరిది సాకిన్ మాధవ రాయునిపల్లె గ్రామం, బి.కోడూరు మం., కడపజిల్లా. - పిటిషనర్లు / వాదులు
V/s
7) బశెట్టి లక్ష్మికాంతసాయి తండ్రి లేట్ రామయ్య, హిందూ, ఆస్తి వలన జీవనం, వయస్సు 44 సం., R/o తూర్పు బ్రాహ్మణవీధి, బద్వేల్ టౌన్ & మండలం, కడపజిల్లా
9) బి. సుధామణి భర్త లోకేష్ తండ్రి లేట్ రామయ్య, హిందూ, భర్త పోషణ, వయస్సు 42 సం., R/o ద్వారకానగర్, కడపటౌన్, కడపజిల్లా - రెస్పాండెంట్లు/ప్రతివాదులు 7 మరియు 9
పై నెంబరులో 1వ ప్రతివాది చనిపోయినం దున 7,9 రెస్పాండెంట్లు అయిన మిమ్మలను వారసులుగా చేర్చుటకుగాను పై నెంబరు పిటిషన్‌ను దాఖలు చేసినారు. సదరు పిటిషన్‌లో రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైన ఆక్షేపణ లున్న యెడల 28-01-2025వ తేదీన ఉ॥ 10.30 గంటలకు రాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకొనవలసినది లేనంతట మీ పరోక్షముగా తీర్మాణించబడును.
డి. బ్రహ్మారెడ్డి, అడ్వకేట్, బద్వేలు.

ప్రమాదకరంగా పులివెందుల ప్రధాన రహదారి

●గోతులు తప్పించబోయి ప్రమాదాలకు గురవుతున్న వాహనాలు ● వైసీపీ ప్రభుత్వంలో అతుకులతో సరిపెట్టిన వైనం

ముద్దనూరు జనవరి21 (ఆంధ్రజ్యోతి): ముద్దనూరు నుంచి పులివెందుల ప్రధాన రహదారి,మాజీ సీఎం జగన్మోహనరెడ్డి సొంత నియోజకవర్గం వెళ్లే రహదారి కూడా అడుగడుగునా గోతులు,వాటిని తప్పించబోయి వాహనచోదకులు ప్రమాదాలు కోరి తెచ్చుకుంటున్నారు.వైసీపీ ప్రభుత్వంలో అతుకులు తప్ప , రోడ్డుకు నూతన హంగులు తేలేకపోయారు.ప్రజల నుంచి భారీ ఎత్తున విమర్శలు గుప్పించారు.వివరాల్లోకి వెళితే...ముద్దనూరు నుంచి పులివెందులకు వెళ్లే రహదారి ఇది.ముద్దనూరు మండలం నుంచి నేరుగా జగన్మోహనరెడ్డి నియోజకవర్గంలోని తొండూరు మండలం మీదుగా పులివెందులకు వెళుతుంది. అక్కడ నుంచి హైదరాబాద్, చైన్నై వెళ్లాలంటే ఈ రోడ్డు మార్గానా ముద్దనూరు రైల్వే స్టేషన్‌కు వచ్చే వారు.5 సంవత్సరాలు సీఎంగా జగన్మోహనరెడ్డి ఉన్నా రోడ్డుకు నూతన హంగులు తేలేకపోయారు. రోడ్డుకు గోతులు పడి ప్రమాదకరంగా ఉంటే అతుకులతో సరిపెట్టుకుంటూ వచ్చారు.గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రమాదకరంగా ఉన్న గోతులకు అతుకులు వేశారు.భారీ వాహనాలు ఈ మార్గం గుండా వెళుతుండటంతో మళ్లీ షరామామూలుగా భారీ గోతులు పడ్డాయి.ఆ గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి.గోతులను తప్పించోయి వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వస్తున్నారు.ఈ మధ్యకాలంలో ప్రమాదాలు కూడా జరిగాయి.పుల్లేరు వంక సమీపంలో ఆటో గుంతను తప్పించబోయి కారును ఢీకొన్న సంఘటన జరిగింది. కొందరు ద్విచక్రవాహ చోదకులు కిందపడి గాయాలపాలయ్యారు.కొత్త ఎన్డీయే ప్రభుత్వం రహదారుల నూతనీకరణ చేస్తుండటంతో ప్రజల్లో ఆశలు చిగురిస్తున్నాయి.





పులివెందులరోడ్డులోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ సమీపంలో అధ్వానంగా ఉన్న రోడ్డు, పులివెందుల రోడ్డులోని ఇళ్ల వద్ద దెబ్బతిన్న రోడ్డు

రోడ్డులో వెళ్లాలంటే భయంగా ఉంది



పులివెందుల రహదారిలో భారీ గుంతలు ఉన్నాయి.ద్విచక్రవాహనంలో వెళుతుంటే ఎదురుగా వచ్చే భారీ వాహనాలు గుంతలు తప్పించబోయి అడ్డంగా వస్తున్నాయి. భయంభయంగా ఊరికి వెళుతున్నాం. గత ప్రభుత్వం చేసిన తప్పులకు ఎన్నో ప్రమాదాలు జరిగాయి.నామ మాత్రంగా గుంతలు పూడ్చారు. అవి తిరిగి భారీ గుంతలుగా ఏర్పడ్డాయి. కొత్త ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నాం.

గోపాలక్రిష్ణయ్య,ఉప్పలూరు, ముద్దనూరు మండలం

అమృత్ స్కీం పైపులైనుకు లీకులు

మరమ్మతులు చేపట్టిన పబ్లిక్ హెల్త్ అధికారులు

రోజు మార్చి రోజు నీటి సరఫరా



ప్రొద్దుటూరు , జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : అమృత్ పథకం లో భాగంగా మైలవరం రిజర్వాయర్ నుంచి ప్రొద్దుటూరుకు వచ్చే ప్రధాన పైప్‌లైనుకు జమ్మలమడుగు నియోజకవర్గం ధర్మాపురం దగ్గర కొంతకాలం గా లీకులు ఏర్పడ్డాయి.దీంతో లీకైన నీళ్లన్నీ పొలాల్లోకి వెళుతుండటంతో రైతులు అభ్యంతర పెట్టారు. ఇటీవల పబ్లిక్ హెల్త్ అధికారులు ఈ లీకులకు మరమ్మతులు చేయడానికి మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున దృష్టికి తెచ్చారు. ఆయన సంక్రాంతి ముగిసిన తరువాత లీకుమరమ్మతులు చేపట్టమని ఆదేశించారు.దీంతో పబ్లిక్ హెల్త్ ఏఈ వీరకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం లీకు మరమ్మతు పనులు చేపట్టారు. దీంతో పట్టణానికి తాగునీటి సరఫరాను రోజు మార్చి రోజు అందజేయనున్నట్లు కమిషనర్ తెలిపారు.

పల్లె వెలుగు ప్రయాణికులకు లక్కీడిప్

బద్వేలు రూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : బద్వేలు నుంచి కడపకు పల్లె వెలుగు, అల్ట్రాపల్లె బస్సుల్లో ప్రయాణించేవారికి గిఫ్ట్‌స్కీం ప్రవేశపెట్టినట్లు డిపో మేనేజర్ నిరంజన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ నుంచి 30వ తేదీ వరకు స్కీం అందుబాటులో ఉంటుందని, ప్రయాణికులు ప్రయాణం తరువాత వారికి ఇచ్చిన టికెట్ వెనుక పేరు, ఊరు, సెల్ నెంబర్‌ను రాసి బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్‌స్కీం బాక్సులో వేయాలన్నారు.31వ తేదీన డ్రా ఉంటుందని తెలిపారు. దీని ప్రధాన ఉద్దేశ్యం ఆర్టీసీ ప్రయాణికులకు మరింత చేరువ అయ్యేందుకే గిఫ్ట్ స్కీంను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

రేపు లింగమయ్య స్వామి తిరుణాల

కొండాపురం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): గుడి లేకుండా కేవలం ప్రాకారం లోనే కొలువై లింగమయ్య స్వామి విరాజిలుతున్నారు.ప్రతి ఏటా పుష్యమాసం చివరి గురువారంలో జరిగే చౌటిపల్లె లింగమయ్య స్వామి తిరుణాల జిల్లాలోనే పేరుగాంచింది. ఈ ఏడాది ఈ నెల 23, 24 తేదీలు గురు, శుక్రవారాల్లో తిరుణాళ్ల జరగనుంది. ఈ తిరుణాళ్లకు జిల్లా నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.అయితే పాత చౌటిపల్లె గ్రామం గండికోట ప్రాజెక్టులో మునిగి పోవడంతో చౌటిపల్లె గ్రామస్థులు రెండు చోట్ల పునరావాసం ఏర్పరచుకొని నివాసం ఉంటున్నారు. మండలంలోని గండ్లూరు వద్ద చౌటిపల్లెలోనూ, ముద్దనూరు మండలం శెట్టివారిపల్లె వద్ద కొత్త చౌటిపల్లెలోను తిరిగి లింగమయ్యస్వామిని ప్రతిష్ఠించి తిరుణాళ్ల జరుపుకుంటున్నారు,

ముద్దనూరు..: మండల పరిధిలోని చౌటిపల్లె ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో గురువారం లింగమయ్య స్వామి తిరుణాల నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు.ప్రతి ఏటా పుష్య మాసం చివరి గురువారం గ్రామంలో తిరుణాల నిర్వహిస్తారు.

రేపు పాత దువ్వూరులో ఉరుసు

దువ్వూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): పాత దువ్వూరులో గురువారం మక్కేషావలి (ర.హ.) 558 వ ఉరుసుమహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏటాలాగే 22న గంధం, 23న ఉరుసు, 24 తహలీల్ ఫాతెహ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా గురువారం రాత్రి ఖవ్వాలి, అన్నదానం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు.

అంగన్వాడీ భవన నిర్మాణం పూర్తి చేయాలి

బద్వేలు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సుందరయ్య కాలనీలో అసంపూర్తిగా నిర్మించిన అంగన్వాడీ భవనం పూర్తి చేయాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి నాగేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆయన సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ భవనాన్ని సందర్శించి అక్కడి వివరాలు తెలుసుకున్నారు.

రెండో రోజు కొనసాగిన పింఛన్‌లపై విచారణ

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కామనూరు పీహెచ్‌సీ పరిధిలోని ఆరు సచివాలయాల పరిధికి చెందిన 10 మంది పింఛన్‌దారుల ఆరోగ్య పరిస్థితిపై వైద్య బృందం విచారణ చేపట్టింది. మంగళవారం రెండో రోజు కొనసాగిన వైద్య పరిశీలనలో పింఛన్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి శారీరక, మానసిక పరిస్థితులను పరిశీలించి తయారు చేసిన నివేదికలను ఉన్నతాధికారులకు అందిచనున్నట్లు తెలిపారు.

నేడు పింఛన్‌దారుల అర్హతల పరిశీలన

దువ్వూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): దువ్వూరు మండలంలో అనారోగ్య పరంగా అర్హులై రూ.15 వేలు ప్రభుత్వ పింఛన్ తీసుకునే 23 మంది అర్హతలను బుధవారం పునఃపరిశీలన జరుగుతుందని ఎంపీడీవో రామకృష్ణయ్య తెలిపారు. ఈ పరిశీలన నిమిత్తం కడప రిమ్స్ నుంచి ప్రధాన వైద్యులు మహీధర్‌రెడ్డి, ఉజ్వల ఇక్కడికి వచ్చి స్వయంగా పింఛన్ దారుల అర్హతలను పరీక్షిస్తారని చెప్పారు. వీరి వెంట దువ్వూరు వైద్యులు కూడా పాల్గొంటారని అన్నారు.

రాచాయిపేటలో లేగదూడల మాసోత్సవం



లేగదూడలను పరిశీలిస్తున్న అధికారులు

గోపవరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని రాచాయిపేటలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్‌మిషన్ ఏపీ పశు సంవర్ధకశాఖ, ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన 42 దూడలను ప్రదర్శించారు. కార్యక్రమంలో దూడలను పరిశీలించి ఆరోగ్యవంతంగా ఉండే మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి దూడల యజ మానులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా రైతులకు కూడా బహుమతులు అందించారు. డాక్టర్ శారదమ్మ, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సంచాలకుడు డాక్టర్ రమణయ్య, సహాయ సంచాలకుడు డాక్టర్ నాగభూషణం, కడప డీఎల్‌డీఏ శివరామిరెడ్డి, డాక్టర్ క్రిష్ణవేణి, శిరీషా, డాక్టర్ నరసింహారెడ్డి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై సర్వే



బద్వేలు రూరల్ జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అబుసాహెబ్‌పేట గ్రామంలో మంగళవారం ఇండియన్ మెడికల్ ఇనిస్టిట్యూట్ మంగళగిరి వారి ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై సర్వే నిర్వహించారు. సర్వేలో భాగంగా 13సంవత్సరాల నుంచి 17 సంవత్సరాల వయస్సుగల పిల్లలలో, 35 సంవత్సరాలుపైబడిన వారి మానసిక ఆరోగ్యంపై సర్వే నిర్వహించి వారిని ప్రశ్నలువేసి వారి సమాధానాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ వెంగయ్య, సూపర్‌వైజర్ వెంకటమ్మ, గ్రామసచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లలో ప్లాస్టిక్ కవర్లు వాడితే చర్యలు

మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

బద్వేలుటౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : జనవరి 26వ తేదీ నుంచి హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లలో ప్లాస్టిక్ కవర్లను ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బద్వేలు మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫెన్ సెంటర్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ కల్తీలేని ఆహారపదార్థాలను విక్రయించాలని సూచించారు. ఈ నెల 26వ తేదీ వరకు సమయం ఇస్తున్నామని,ఆ తరువాత కూడా ప్లాస్టిక్ కవర్లను వినియోగించినట్లు అయితే కఠిన చర్యలు తీసుకోకతప్పదని వారు హెచ్చరించారు.

తెలుగుగంగ రైతులకు లేదు బెంగ

క్రిష్ణారెడ్డి, ఈఈ

ముఖాముఖి



దువ్వూరు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): తెలుగుగంగ కడపజిల్లా వరప్రదాయిని. జిల్లాలో చాలా మేరకు పొలాలకు గంగ జలాలు ప్రవహిస్తున్నాయి. జిల్లాలో 55 వేల ఎకరాలకుగాను 47వేల ఎకరాలకు సాగునీరు పారుతోంది. జిల్లా తెలుగుగంగ తీరుతెన్నులపై ఈఈ క్రిష్ణారెడ్డితో ప్రత్యేక ఇంటర్వ్యూ...

ప్రశ్న: తెలుగుగంగకు ఏ ప్రాజెక్టుల ద్వారా నీటి సరఫరా అవుతోంది?

జవాబు : కృష్ణాజలాలు శ్రీశైలం చేరి తద్వారా బనకచెర్ల, అక్కడి నుంచి వెలుగోడు ద్వారా తెలుగుగంగకు సరఫరా అవుతాయి. 98.26 కి.మీ. వద్ద ప్రారంభమై 108 కి.మీ. వద్ద ఎస్ఆర్-1కి నీరు చేరుతుంది.

ప్రశ్న : ప్రస్తుతం వెలుగోడు రిజర్వాయర్‌లో నీటి పరిస్థితి ఏమిటి?

జవాబు : వెలుగోడులో నిలువ ఉన్న నీరు అక్కడి ఆయకట్టుకే సరిపోతుంది. అందు వలన దిగువకు ప్రస్తుతం నీటి సరఫరా నిలిపివేయడం జరిగింది.

ప్రశ్న: తెలుగుగంగ రిజర్వాయర్లలో నీటి నిలువ ఎంత? ఔట్‌ఫ్లో జరుగుతోందా?

జవాబు : ఎస్ఆర్-1లో 1.8 టీఎంసీలు, ఎస్ఆర్-2లో 1.44 టీఎంసీలు, బ్రహ్మంసాగర్ రిజర్వాయర్‌లో 10.3 టీఎంసీల నీరు నిలువ ఉంది. అవసరం అయితేనే దిగువకు పంపుతున్నాం.

ప్రశ్న: తెలుగుగంగ ఎస్ఆర్-1లో దిగువకు నీరు వెళ్లే గేట్ల పరిస్థితి ఏమిటి?వీటి ఏర్పాట్ల చర్యలు, ఖర్చు ప్రతిపాదన ఎంత?

జవాబు: ఎస్ఆర్-1లో గేట్లు, రోలర్స్ ఇతరత్రా 15 ఏళ్ల కిందట ఏర్పరచినవి. వీటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాం. రూ.2.15 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదించారు. పరిపాలన అనుమతి రాగానే టెండర్లు పిలిచి నీటివృథాను అరికడుతాం.

ప్రశ్న : జిల్లా వ్యాప్తంగా తెలుగుగంగ ఆయకట్టు విస్తీర్ణం ఎంత?

జవాబు : తెలుగుగంగ కింద జిల్లాలో 55 వేల ఎకరాలు ఉంది. పోరుమామిళ్ల డివిజన్‌లో 47 వేల ఎకరాలకుసాగునీరు అందుతోంది.

ప్రశ్న : జిల్లాలో తెలుగుగంగ అనుసంధానంగా ఎన్ని చెరువులు ఉన్నాయి. వాటన్నింటికీ నీరు నింపుతున్నారా.

జవాబు : తెలుగుగంగ కింద 52 చెరువులు ఉన్నాయి. వాటి అనుసంధానంగా చిన్న,పెద్ద చెరువులు కలిపి 100కిపైగా నింపుతున్నాం.

ప్రశ్న : ఎక్కడెక్కడ తెలుగుగంగ కాలువలు, ఇతరత్రా పెండింగ్ పనులు ఉన్నాయి. వాటి ప్రతిపాదనల ఖర్చుల వివరాలు ?

జవాబు : పోరుమామిళ్ల తొమ్మిదో బ్లాక్‌లో పనులు పెండింగ్‌లో ఉన్నాయి. రూ.20 కోట్లతో ప్రతిపాదనలు జరిగాయి.

ప్రశ్న: చెన్నముక్కపల్లెఆయకట్టు విస్తీర్ణం ఎంత?

జవాబు : 40ఎ, 40బి, 41 ఇతరాలలో 21 వేల ఎకరాల ఆయకట్టు ఉంది.

ప్రశ్న : వెలుగోడు నుంచి గంగ ప్రధానకాలువ దెబ్బతినిందా. వాటి వివరాలు.

జవాబు : ప్రధాన కాలువలో 6, 7 వాల్వ్‌ దెబ్బతిన్నాయి. భూమి లెవెల్ కన్నా కాలువ పైభాగంలో ఉండడంతో లీకేజీలు సర్వసాధారణం.

ప్రశ్న: చాలా చోట్ల నీటిపారుదల శాఖ మామూళ్ల మత్తులో జోగుతూ పనులు నాశిరకంగా చేయిస్తున్నారంటే మీరేమంటారు.

జవాబు : అలాఎక్కడైనా జరుగుతుంటే రైతులు మా దృష్టికి తీసుకురండి. మామూళ్ల తీసుకుంటున్నారనేది నిజం కాదు.

ఘనంగా డాకుమహారాజ్ విజయోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమా విజయోత్సవ వేడుకలను మంగళవారం సుధా థియేటర్‌లో టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులు, థియేటర్ సిబ్బందికి పంచిపెట్టారు. అనంతరం థియేటర్ నిర్వాహకులు శ్రీరాంధరణిని సత్కరించారు. ఈ కార్యక్రమం లో నందమూరి యువసేవ సమితి అధ్య క్షుడు సుదర్శన్, వెంకట సుబ్బయ్య, లక్ష్మీ నరసింహ,రాము నాయుడు,గుర్రప్పయాదవ్, సురేష్ కుమార్, రవి, బాలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో...
ప్రారంభోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
ప్రమాణస్వీకారం
వివాహ మహోత్సవం
ఉద్యోగ విరమణ
విదేశీయానం
స్వదేశాగమనం
ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి. అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందుబాటులో ఉన్నారు సంప్రదించండి.
పొలిటికల్ యాడ్స్
షష్టిపూర్తి మహోత్సవం
సినిమా యాడ్స్
శ్రద్ధాంజలి
లీగల్ యాడ్స్
ప్రభుత్వ ప్రకటనలు
క్లాసిఫైడ్స్
యూనిట్ కార్యాలయం
సర్వే నెం. 137 & 138/3, చిన్నమాచుపల్లె చెన్నూరు మండలం, కడప.
Cell: 9985411183, 9985411193, 9985411189.
ప్రాంతీయ కార్యాలయాలు :
కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134
కమలాపురం : 9985411183 | ప్రొద్దుటూరు : 9985921354, | పులివెందుల : 9985411183
జమ్మలమడుగు : 9985401296 | మైదుకూరు : 7989603861 | రాజంపేట : 9985411193
రాయచోటి: 9985411193 | బద్వేలు: 9985921375 | కోడూరు : 9985411193

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవం

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): త్యాగరాజు స్వామి ఆరాధన ఉత్సవాలను నాయీ బ్రాహ్మణుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. త్యాగరాజ స్వామి చిత్ర పటానికి పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి రథంపై కొలువు ఊరేగించారు. మంగళ వాయిద్యాలు, బాణ సంచా పేలుళ్ల మధ్య వేడుకగా నిర్వహించారు. ఈ నాయీ బ్రాహ్మణ సంఘం నిర్వాహకులు పాల్గొన్నారు.

బద్వేలుటౌన్..: పట్టణంలోని నాయీబ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో మంగళవారం త్యాగరాజ స్వామి ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలుత నెల్లూరు రోడ్డులోని శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో త్యాగరాజస్వామి చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో మంగళవాయిద్యాలతో వైభవో పేతంగా త్యాగరాజస్వామి గ్రామోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏపీ నాయీబ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొలవలివేణుగోపాల్, సంఘ నాయకులు వడ్డమాను గురుబ్రహ్మం, మాడపూరు బ్రహ్మయ్య, మాచుపల్లె రజనీకాంత్, వెంకట సుబ్బయ్య, బాబు, మహేష్, ప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.





ప్రొద్దుటూరు, బద్వేలులో త్యాగరాజ స్వామి చిత్ర పటాన్ని ఊరేగిస్తున్న నాయీ బ్రాహ్మణులు